Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 2 సంచిక : 178 మేడ్చల్ మల్కాజ్‌గిరి 20 జూలై 2024 శనివారం పేజీలు : 4

## బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లపై రగడ

ఢాకా : బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. ఇప్పటి వరకు 33 మంది పౌరులు మృతి చెందగా.. 2వేలకు పైగా ప్రజలు గాయపడ్డారు. ఒక్కరోజే 19 మంది మరణించినట్లు అక్కడి అధికారులు తెలిపారు. బంగ్లాదేశ్ విముక్తి కోసం 1971లో అశువులు బాసిన వారి వారసులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం కోటాను కల్పించారు.

ఈ పద్ధతిని సంస్కరించి ప్రతిభ ఆధారంగా పట్టం కట్టాలని అక్కడి వర్సిటీ విద్యార్థులు, ప్రజలు కొన్నిరోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆందోళనకారులు రెండు బస్సులకు నిప్పు పెట్టారు. నిరసనలు హింసాత్మకంగా మారడంతో పోలీసులు రబ్బరు బులెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు.




# సోమవారం నుండి బడ్జెట్ సమావేశాలు

## ఆ మర్నాడే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నిర్మలమ్మ

ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22వ తేదీన ప్రారంభం కానున్నాయి. 16 రోజుల పాటు సమావేశాలు కొనసాగుతాయి. ఆగస్ట్ 12వ తేదీన బడ్జెట్ సమావేశాలు ముగుస్తాయి. 23వ తేదీన ఉదయం 11 గంటలకు సభకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2024-2025 ఏడాదికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పిస్తారు.

**ఓట్ ఆన్ అకౌంట్ పద్దు..** ఈ ఏడాది మే నెలలో సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో ఫిబ్రవరిలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఎన్నికలు జరిగి, కొత్త ప్రభుత్వం ఏర్పడింది. పూర్తిస్థాయి పద్దును నిర్మలా సీతారామన్ సమర్పిస్తారు. బడ్జెట్ సమావేశాల్లో పలు కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. బడ్జెట్ సమావేశాలకు సంబంధించి లోక్ సభ సచివాలయం షెడ్యూల్ విడుదల చేసింది.

**బిజినెస్ అడ్వైజరి కమిటీ ఏర్పాటు :** లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) ఏర్పడింది. కమిటీలో 14 మందికి చోటు లభించింది. లోక్ సభ సమావేశాల్లో ఏ అంశానికి ఎంత సమయం కేటాయించాలి..

ఏ ఏ పార్టీలకు చర్చలో పాల్గొనేందుకు ఎంత సమయం ఇవ్వాలో బీఏసీ ఖరారు చేస్తోంది. బీఏసీలో తెలుగు రాష్ట్రాల నుంచి తెలుగు దేశం పార్టీకి చోటు దక్కింది. ఆ పార్టీ తరఫున లోక్ సభ పక్ష నేత లావు శ్రీ కృష్ణ దేవరాయలు సభ్యుడిగా వ్యవహరిస్తారు. బీఏసీలో అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, సమాజ్ వాదీ పార్టీ, తెలుగుదేశం పార్టీలు ఉన్నాయి.

## కేసీఆర్ సర్కార్‌లో ఆర్థిక విధ్వంసం








కరీంనగర్: కేసీఆర్ సర్కార్‌లో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. జాతీయ పార్టీ పేరుతో రాష్ట్రాలతో గొడవలు పెట్టుకుందని విమర్శించారు. కేంద్రం నుంచి సరైన నిధులు తేలేక పోయారని మండిపడ్డారు. వాస్తవాలను బీఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని ఫైర్ అయ్యారు. ఈరోజు(శుక్రవారం) కరీంనగర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... బీఆర్ఎస్‌ను వారే కూల్చుకున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్‌తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తాం: మంత్రి ఉత్తమ్ –** రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు నమ్మొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను ఆందోళనకు గురిచేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డు ప్రమాణికమని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు పేరుతో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. ఒకదానితో ఒకటి లింక్ పెట్టబోమని అన్నారు. కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తాము రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించారు.కేసీఆర్ చేసింది పదేళ్లల్లో 25 వేల కోట్ల రుణమాఫీ మాత్రమేనని అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమిదే.. : మంత్రి తుమ్మల –** పెద్దపల్లి: గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఈరోజు(శుక్రవారం) మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



## చారాణ కోడికి..! బారాణ మసాలా

### అంటూ రేవంత్‌కి కౌంటర్

హైదరాబాద్: రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. 'సీఎం రేవంత్ రెడ్డి గారు... ఇంతకాలం.. అటెన్షన్ డైవర్షన్..!ఇప్పుడేమో.. ఫండ్స్ డైవర్షన్..!!' అంటూ ఎద్దేవా చేశారు. ఊరించి.. ఊరించి.. ఏడునెలలు ఏమార్చారని విమర్శించారు. మీ రుణమాఫీ తీరు చూస్తే.. తెలంగాణ ప్రజలకు గుర్తొచ్చిన సామెత ఒక్కటేనని.. "చారాణ కోడికి..! బారాణ మసాలా...!! " అంటూ ఎద్దేవా చేశారు. రుణమాఫీ అయిన రైతులకన్నా.. కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువన్నారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు.. రైతుమాఫీ పథకానికి మరణ శాసనాలయ్యాయని కేటీఆర్ పేర్కొన్నారు. అన్నివిధాలా అర్హత ఉన్నా కూడా ఎందుకు రుణమాఫీ కాలేదో చెప్పేటోడు లేడన్నారు. రైతులు గోడు చెప్పుకుందామంటే వినేటోడు లేడని కేటీఆర్ అన్నారు. అర్హులైన లబ్ధిదారులు.. రుణమాఫీ కాక.. అంతులేని ఆందోళనలో ఉంటే మీరు మాత్రం సంబరాలు చేసుకుంటారా? ఎందుకీ సంబరాలు? అని నిలదీశారు. 'నలభై లక్షల మందిలో.. మెజారిటీ రైతులకు నిరాశే మిగిల్చినందుకా ? ముప్పై లక్షల మందిని మోసం చేసినందుకా?' ఎందుకీ సంబరాలని కేటీఆర్ నిలదీశారు. రెండు సీజన్లు అయినా.. రైతు భరోసా ఇంకా షురూ చెయ్యలేదని అన్నారు.

జూన్‌లో వేయాల్సిన రైతు భరోసా.. జూలై వచ్చినా రైతుల ఖాతాలో వెయ్యలేదన్నారు. కౌలు రైతులకు.. ఇస్తానన్న రూ.15 వేలు ఇయ్యనే ఇయ్యలేదన్నారు. రైతు కూలీలకు.. రూ.12 వేల హామీ ఇంకా అమలు చెయ్యలేదని మంత్రి కేటీఆర్ విమర్శించారు.




## బీఆర్ఎస్‌కు యువరక్తం.. కేసీఆర్ నిర్ణయం

హైదరాబాద్ : అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో వరుస ఓటములతో కేసీఆర్ దిద్దుబాటు చర్యలకు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ పార్టీలో అధికారం అనుభవించిన నేతలు.. వరుసగా కారు దిగుతున్న నేపథ్యంలో పార్టీ ప్రక్షాళనకు అధినేత కేసీఆర్ కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా యువతకు పార్టీలో పెద్దపీట వేయాలని గులాబీ బాస్ నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఈ ఏడాది జనవరిలో ఉమ్మడి జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణ చేసింది గులాబీ పార్టీ హైకమాండ్. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లోనూ ఘోర పరాజయం పాలైన తర్వాత ఓటమిపై లోతైన విశ్లేషణ జరిపింది. పార్టీ సీనియర్ నాయకులు, కేడర్‌తో పాటు వివిధ సంస్థలు, వర్గాల నుంచి నివేదికలు, సమాచారాన్ని తెప్పించుకుంది. దశాబ్ధ కాలంగా పార్టీ, పాలన పరంగా దొర్లిన తప్పులు, పొరపాట్లకు సంబంధించి ఈ నివేదికల ద్వారా కేసీఆర్‌కు సూచనలు అందినట్లు సమాచారం.

నివేదికల్లో సమాచారాన్ని విశ్లేషించిన తర్వాత కీలక నేతలతో చర్చించిన కేసీఆర్.. పార్టీలో సంస్థాగత మార్పులు చేయాలన్న ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేతలకు పార్టీ బాధ్యతలు అప్పగించనున్నారని తెలుస్తోంది. పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీల్లో ప్రధాన పదవులు వారికే ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారని సమాచారం. ఇక ఉద్యమ సమయంలో అండగా నిలిచిన ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి వర్గాలను తిరిగి దగ్గరికి చేర్చుకునేందుకు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. సోషల్‌మీడియా వేదికగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఆ విభాగాన్ని పటిష్టం చేస్తామని ఇటీవలే కేసీఆర్ ప్రకటించారు. ఆగస్టులో పార్టీ ఆవిర్భావ సభ ఘనంగా నిర్వహించే యోచనలో ఉన్నారు కేసీఆర్. దాదాపు రెండు దశాబ్ధాలు తెలంగాణ రాజకీయాల్లో కీరోల్ ప్లే చేసింది బీఆర్ఎస్. అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ పునరేకీకరణ పేరుతో ఇతర పార్టీల నేతలను చేర్చుకోవడం, వారికి కీలక పదవులు ఇవ్వడం, ఉద్యమ సమయంలో సహకరించిన వారిని దూరం పెట్టడం పార్టీకి తీవ్ర నష్టాన్ని చేసింది. ఇక జాతీయ రాజకీయాల పేరుతో కేసీఆర్ చేసిన హడావుడి, పార్టీ పేరు మార్పు కూడా ప్రస్తుత పరిస్థితికి కొంత కారణం.

# వర్షాకాలం వేడి రాజుకోనుంది




## 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ.. 25న బడ్జెట్

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. 2024, జూలై 23వ తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 24వ తేదీ నుంచి మండలి సమావేశాలు ప్రారంభం అవుతాయి. 25వ తేదీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. 10 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది ప్రభుత్వం. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు తేదీ ఖరారైంది. ఈనెల 23వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశాలు 10 రోజుల పాటు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 25 రాష్ట్ర పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. . ఈ సమావేశాల సందర్భంగా రైతు భరోసా,రైతు రుణమాఫీ అంశాలపై వాడివేడిగా సమావేశాలు జరిగే అవకాశం కనిపిస్తోంది. అలాగే నూతన ఆర్ఓఆర్ యాక్ట్, తెలంగాణ చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పులపై సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది.

ఇదిలా ఉండగా, ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలపై కూడా ప్రతిపక్షాలు సమావేశంలో ప్రశ్నించే అవకాశం కనిపిస్తోంది. గత అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ డుమ్మా కొట్టారు. కానీ, ఈ సారి సమావేశాలకు తాను హాజరవుతానని ఇటీవలే ప్రకటించడంతో.. రాబోయే సమావేశాలపై ఆసక్తి నెలకొంది. దాదాపు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరిన్ని వలసలు జరుగుతాయనే చర్చ జరుగుతున్నది.

ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ప్రతిపక్ష బీఆర్ఎస్ ఫిరాయింపుల చట్టంపై చర్చించే అవకాశం ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వైపు ఫిరాయింపులను ప్రోత్సహిస్తుంటే మరోవైపు రాహుల్ గాంధీ అదే చట్టాన్ని కీర్తిస్తూ మాట్లాడుతారని, ఫిరాయింపుల చట్టాన్ని బలోపేతం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందనే వాదనలను బీఆర్ఎస్ ముందుకు తెచ్చే అవకాశం ఉన్నది.

కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపైనా ప్రశ్నలు గుప్పించే అవకాశం ఉన్నది.

ఇప్పటికే సింహభాగం గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినప్పటికీ ఇంకా గృహలక్ష్మీ కింద మహిళకు రూ. 2,500 అందించేటువంటి కొన్ని గ్యారెంటీలు పెండింగ్‌లోనే ఉన్నాయి.

# సంపాదకీయం

## కంప మీద కాలేసి వెనక్కి తీసుకున్న కర్ణాటక సీఎం!

కాలం మారింది. ప్రజల మైండ్ సెట్ లోనూ మార్పు వచ్చింది. కొన్ని అంశాలకు సంబంధించి వీలైనంత దూరంగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. ఈ చిన్న విషయాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అలియాస్ సిద్ధూ మిస్ అయ్యారు. ఆయన తీసుకున్న ఒక నిర్ణయం ఆగమాగం చేయటమే కాదు.. చివరకు వెనక్కి తగ్గాల్సిన దుస్థితి. అదే సమయంలో బెంగళూరు బ్రాండ్ కు జరగాల్సిన నష్టం జరిగిపోయిందన్న వాదన వినిపిస్తోంది. కర్ణాటకలోని ప్రైవేటు కంపెనీల్లో గ్రూప్ సీ.. డీ గ్రేడ్ పోస్టుల్లో కన్నడిగులకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును ముందుకు తీసుకొచ్చిన సిద్ధూ సర్కారు.. ఆ సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలతో వెనక్కి తగ్గింది. కన్నడ ప్రజల కోసం చారిత్రక నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా పేర్కొంటూ కర్ణాటక ముఖ్యమంత్రి ప్రైవేటు సంస్థల్లో కన్నడిగులకు రిజర్వేషన్ల ప్రతిపాదనను తెర మీదకు తీసుకొచ్చారు. రాష్ట్రంలోని ప్రైవేటురంగంలో కన్నడవాసులకు ఉద్యోగాలు లేకుండా పోతున్నాయని.. దీన్ని సరిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశంగా పేర్కొన్నారు. అయితే.. ఈ అంశం పెను దుమారాన్ని రేపింది. ఎందుకిలా? అంటే.. ఇప్పుడున్న పరిస్థితుల్లో అందునా ప్రైవేటు ఉద్యోగాలకు సంబంధించి ప్రాంతం.. కులం.. మతం లాంటి అంశాలకు ఎంత దూరంగా ఉండగలిగితే అంత మంచిది. ఉదాహరణకు హైదరాబాద్ నే తీసుకుందాం. ఈ మహానగరంలోని అత్యధిక రెస్టారెంట్లలో ఒడిశా రాష్ట్రానికి చెందిన వారే పని చేస్తుంటారు. సిద్ధూ తీసుకున్న తరహాలోనే తెలంగాణలోనూ తీసుకుందామని అనుకుందాం. అప్పుడేం జరుగుతుందన్నది అంశాన్ని చూస్తే.. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలోని తీవ్రత ఇట్టే అర్థమవుతుంది. హైదరాబాద్ లోని హొటల్ ఇండస్ట్రీ మొత్తంలోనూ పెను దుమారం రేగటమే కాదు.. అవసరమైన ఉద్యోగులు దొరకని పరిస్థితి. కారణం.. రెస్టారెంట్లలో పని చేసే ఒడిశాకు చెందిన వారు తక్కువ జీతాలకే పని చేస్తారు. ఆ జీతాలకు తెలంగాణలోని యువత పని చేయటానికి ఆసక్తి చూపరు. చట్టం ప్రకారం ప్రైవేటు రెస్టారెంట్లలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారిని తప్పనిసరిగా 50 శాతం మందిని రిక్రూట్ చేసుకోవాలంటే.. అంత మంది లభించే వీల్లేదు. అలా చేయాలంటే జీతాల్ని డబుల్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ ఎన్నో. ఇప్పటికే బెంగళూరులో మౌలిక వసతుల లేమితో పాటు.. ఖర్చు అధికంగా ఉంటుందన్న కారణంగా చాలామంది బెంగళూరును వదిలేసి హైదరాబాద్ ను ఎంచుకుంటున్న పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడి మౌలిక వసతుల మీద ఫోకస్ చేయాల్సిన ప్రభుత్వం దాన్ని వదిలేసి.. ప్రైవేటు సంస్థల్లో యాభై శాతం ఉద్యోగాల్ని కన్నడిగులకే ఇవ్వాలన్న నిర్ణయాన్ని తీసుకోవటం బ్రాండ్ బెంగళూరును దెబ్బేయటమేనని చెప్పాలి. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సర్కారు తీసుకున్న నిర్ణయంపై నాస్కామ్ సైతం స్పందించింది. ఈ నిర్ణయం హైదరాబాద్ కు మేలు జరుగుతుందని.. ఎక్కువమంది హైదరాబాద్‌కు వెళ్లిపోతారని పేర్కొంది. ఇలాంటి నిర్ణయాలు ఎన్నో అంశాల మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. సిద్ధూ సర్కారు ప్రతిపాదన అమల్లోకి వస్తే ఐటీ కంపెనీల పరిస్థితేంటి? అక్కడి ఐటీ కంపెనీల్లో 90 శాతం వరకు వేర్వేరు రాష్ట్రాలకు చెందిన వారే ఉంటారు. అలాంటప్పుడు కేవలం కన్నడిగులకే కొలువుతు ఇవ్వాలంటే పెట్టుబడులు పెట్టాలనుకున్న వారు సైతం ముందుకు రాని పరిస్థితి. ఇలాంటి విపరిణామాలెన్నో. సిద్ధూ సర్కారు ప్రతిపాదనపై ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు సైతం ప్రభుత్వ ప్రతిపాదనపై తలలు పట్టుకున్న పరిస్థితి. బ్రాండ్ బెంగళూరుకు ఉరి వేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమా? అన్న తీవ్ర వ్యాఖ్యలు పలువురి నోట వినిపించాయి. సిద్ధూ సర్కారు తీసుకున్న నిర్ణయం అధికారికమైతే.. దాని విపరిణామాలు తీవ్రంగా ఉంటాయన్న భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి నిర్ణయమే తీసుకుంటే కర్ణాటకను వీడిపోవటానికి మినహా తమకు మరో మార్గం లేదన్న హెచ్చరికలు కూడా ప్రభుత్వానికి వెళ్లినట్లుగా సమాచారం. దీంతో.. తాను తీసుకున్న నిర్ణయం కంప మీద కాలేయటం లాంటిదన్న విషయం ముఖ్యమంత్రికి అర్థమైందని చెబుతున్నారు. దీంతో.. ఈ ప్రాతిపదనను వెనక్కి తీసుకున్నట్లుగా ప్రకటించారు. అయినప్పటికీ జరగాల్సిన డ్యామేజ్ జరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాలానికి తగ్గట్లు కొన్ని అంశాల విషయాల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోకుండా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకు భిన్నంగా ఏదో చేయాలని భావిస్తే మరేదో అవుతుంది. ఇదంతా చూసిన తర్వాత కంప మీద కాలేయటం ఎందుకు? ఎందుకు వేశామా? అని ఫీల్ కావటం ఎందుకు? సాఫీగా సర్కారును నడపాల్సింది పోయి.. అనవసరమైన ఆవేశాలు అవసరమా సిద్ధూ?



## క్రైమ్ రేట్ తగ్గించేందుకు కార్యాచరణ పై దిశా నిర్దేశం చేసినడిసిపి కోమటిరెడ్డి



శామీర్ పేట, (గరుడ వార్త) : శామీర్ పేట పోలీస్ స్టేషన్ ను డి సి పి కోటిరెడ్డి సందర్శించి, క్రైమ్ రేట్ తగ్గించేందుకుగాను స్టేషన్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం సాయంత్రం మేడ్చల్ జోన్ డిసిపి, ఐపీఎస్ ఎన్. కోటిరెడ్డి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. అనంతరం షామీర్పేట పోలీస్ స్టేషన్ సిబ్బంది సెక్షన్ ఇంచార్జి, రిసెప్షన్, రైటర్లు, కోర్ట్ డ్యూటీ సిబ్బంది, క్రైమ్ సిబ్బంది, ఎస్ఐలు, ఎఎస్ఐలు, హెచ్‌సిలు తదితరులతో సంభాషించి వారికి సూచనలు సలహాలను అందించారు. దర్యాప్తు నాణ్యత, నేరాల నివారణ, గుర్తింపు, కమ్యూనిటీ పోలీసు, సీసీటీవీల ప్రాముఖ్యత, కేసుల తగ్గింపు మొదలైన వాటి కోసం సూచనలు ఇచ్చారు. వనమహోత్సవం పురస్కరించుకొని పిఎస్‌లో డిసిపి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పేట్‌బషీరాబాద్ ఏసీపీ శ్రీరాములు, డీడీ శామీర్‌పేట, పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డ్, బెల్టుల పంపిణీ చేసిన గోనె హనుమంత రెడ్డి





శామీర్ పేట, (గరుడ వార్త) : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ట్రస్మా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి కోరారు. శుక్రవారం మూడు చింతలపల్లి మండలం కేశవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అద్రాస్ పల్లి లోని ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులకు రూ.25 వేల విలువచేసే ఐడి కార్డులు, బెల్టులు, టైలను పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి తోడ్పాటునందించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, రాజశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ గోపాల్ చారి, అద్రాస్ పల్లి పంచాయతీ సెక్రెటరీ ఉషారాణి, బిల్ కలెక్టర్ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మరమ్మతులు చేపడితే.. పడావులే మాగాణులు



వికారాబాద్: ప్రభుత్వం జిల్లాలోని అన్నదాతలకు సాగునీరు అందించే లక్ష్యంతో జలాశయాలను నిర్మిస్తోంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చోట మరమ్మతులు చేపడితే నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ దశాబ్దాలుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో కనీసం సగం ఆయకట్టుకు కూడా నీరందించలేని స్థితిలో కొనసాగుతున్నాయి. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది.. జుంటిపల్లి జలాశయం. తాజాగా అధికారుల సందర్శనతో అభివృద్ధి పనులు జరిగి పూర్వవైభవం ఏర్పడుతుందని రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

30 ఏళ్ల పాటు సాగు బాగు

ఈ ప్రాజెక్టు దాదాపు 30 ఏళ్ల పాటు సాగు నీరు అందించింది. తద్వారా రైతులు జొన్న, వరి, వేరుసెనగ తదితర పంటలు సాగు చేసి అధిక దిగుబడి సాధించారు. మొదట్లో 2080 ఎకరాల మేర సాగు నీరు అందించగా పర్యవేక్షణ లోపంతో ప్రస్తుతం 1200 ఎకరాలకు మించి నీరు అందించలేని దశకు చేరింది.

సకాలంలో మరమ్మతులు చేపట్టక పోవడంతో కుడి, ఎడమ కాలువలు 5 కిలో మీటర్ల మేర దెబ్బతిన్నాయి.

దాదాపు 10 కి.మీ. దూరాన ఉన్న కుడి, ఎడమ కాలువల్లో ముళ్ల తుమ్మ, గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. వీటి ద్వారా అర కిలో మీటరు మేర మాత్రమే సాగు నీరు పారుతోంది. అక్కంపల్లి గ్రామంలోని రైతులకు సాగునీరు అందక ప్రతిసారి వరి పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు.

ఎడమ కాలువ దాదాపుగా మట్టితో కూరుకు పోయింది. అగ్గనూర్, ఎన్కేపల్లి, మల్‌రెడ్డిపల్లి గ్రామాల రైతులకు చుక్క నీరు అందడంలేదు. పిల్ల కాలువలు పూర్తిగా భూమిలో కలిసిపోయాయి.

ఉన్న కొద్దిపాటి నీరూ ఖాళీ చేశారు జుంటిపల్లి జలాశయం కుడి, ఎడుమ తూముల ఛానల్స్, రాడ్‌లు, గేర్‌బాక్స్‌లు పూర్తిగా పాడవడంతో మూడు నెలల క్రితం క్రితం వాటి మరమ్మతులకు రూ.8.50లక్షలు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించాలని అధికారులు జలాశయంలో నాలుగు అడుగుల మేర ఉన్న నీటిని వృథాగా బయటికి వదిలారు. దీంతో వరి సాగు రైతులకు నీరు అందకుండా పోయింది.

మోడల్ ప్రాజెక్టుగా మారుస్తారా..

జుంటిపల్లి ప్రాజెక్టు తూములతో పాటు కుడి, ఎడమ కాలువలను నీటి పారుదల శాఖ రిటైర్డ్ ఈఈ మహబూబ్ హుస్సేన్, తాండూరు డీఈఈ కిష్టయ్యతో కలిసి ఇటీవల పరిశీలించారు. వచ్చే ఖరీఫ్ కాలంలో రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు అందించాలన్నారు. జుంటిపల్లిని త్వరలోనే ఒక మోడల్ ప్రాజెక్టుగా తయారు చేస్తామన్నారు. ఇది నిజంగా కార్యాచరణలోకి వస్తే తమకు పండగేనని రైతులు ఆశిస్తున్నారు. భూములు బీడుగా పెట్టుకున్నాం: కోయిల కొండ భీములు, ఆయకట్టు రైతు జుంటిపల్లి

దాదాపు 20 సంవత్సరాలుగా జలాశయం కింద 20 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాం. ప్రస్తుతం ప్రాజెక్టు తూములు, కాలువలు పాడై చుక్క నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. సరైన సమయంలో సాగు నీరు అందక భూములను బీడుగా పెట్టుకున్నాం.

రూ.8కోట్లతో ప్రతిపాదనలు పంపాం: కిష్టయ్య నీటి పారుదల శాఖ డీఈఈ, తాండూరు

జలాశయం రెండు తూములు, రెండు కాలువలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరమ్మతులకు రూ.8కోట్లతో ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పూర్తి స్థాయిలో చేపడతాం.

## మెరుగైన భద్రతా చర్యలు ముఖ్యం

గోదావరిఖని : దిల్లీలోని బేబీకేర్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో రెండు భవనాలు ధ్వంసం కావడంతో పాటు పలువురు చిన్నారులు మృతిచెందారు. మరికొందరు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్ల భద్రపరచడం, అగ్నిప్రమాద నియంత్రణ చర్యలు తీసుకోవడంపై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మధ్యకాలంలో నిర్మించిన ప్రైవేటు ఆసుపత్రుల్లో మినహా గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న ఆసుపత్రుల్లో అగ్నిప్రమాద నివారణకు ఏర్పాట్లు నామమాత్రమే. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా 15 అడుగులకంటే ఎత్తులో ఉండే భవనాలకు అగ్నిమాపక కేంద్రం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంది. గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి 15 అడుగుల లోపు ఎత్తు కలిగిన భవనాలకు అగ్నిమాపక కేంద్రం అనుమతి అవసరం లేకపోయినా నివారణకు తగు ఏర్పాట్లు చేసుకోవాల్సిన అవసరం ఉంది. దిల్లీలోని ఆసుపత్రిలో అగ్నిప్రమాదం జరిగిన నేపథ్యంలో జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన మొదలుపెట్టారు. చాలాచోట్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అగ్నిప్రమాద నియంత్రణకు చర్యలు లేకపోవడం గమనార్హం. గోదావరిఖనిలోని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో పాత భవనంలోని కొన్ని వార్డుల్లో మాత్రమే ప్రమాద నియంత్రణ చర్యలు ఉండగా కొన్నిచోట్ల లేవు. సార్వజనిక ఆసుపత్రిగా స్థాయి పెరగగానే ఆసుపత్రిలో అగ్నిమాపక నివారణ చర్యలు తీసుకున్నారు. ఆ తర్వాత ఆధునికీకరించిన విభాగాల్లో మాత్రం ఆయా చర్యలు కనిపించడం లేదు. ప్రధానంగా పిల్లల ఐ.సి.యు.లోనే అగ్నిప్రమాద నివారణకు ఏర్పాట్లు లేవు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఇటీవల



నిర్మించిన 85 పడకల సామర్థ్యం గల భవనంలో అగ్నిప్రమాద నివారణ చర్యలు చేపట్టలేదు. ప్రమాదం జరిగినప్పుడు ఏవైపునుంచి బయటకు వెళ్లాలనే కనీస సూచికలు సైతం ఏర్పాటు చేయలేదు.

సిలిండర్ల నిల్వలపై నిర్లక్ష్యం

జిల్లాలోని ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్లను భద్రపరుస్తున్న తీరు ఆందోళనలకు తావిస్తోంది. చాలా వరకు ప్రైవేటు ఆసుపత్రుల్లో వార్డులు, ఆపరేషన్ థియేటర్లలోనే ఓ పక్కన సిలిండర్లను ఉంచుతున్నారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో సిలిండర్లను భద్రపరచడంలో ప్రమాణాలను పాటించడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు చేయకముందు పాత భవనంలో మెట్ల కింద వార్డులకు అతి సమీపంలో ఆక్సిజన్ సిలిండర్లను ఉంచి అక్కడి నుంచి పైపులైను ద్వారా వార్డులకు ఆక్సిజన్ సరఫరా చేస్తుండేవారు. ప్లాంటు ఏర్పాటు తర్వాత నేరుగా ప్లాంటు నుంచి వార్డులకు పైపులైను ద్వారా సరఫరా చేస్తున్నారు. 85 పడకల సామర్థ్యంతో నిర్మించిన నూతన భవనం ఆక్సిజన్ ప్లాంటుకు దూరంగా ఉండడంతో పైపులైను ద్వారా సరఫరా చేసే పరిస్థితులు లేవు. సిలిండర్ల ద్వారా ఐ.సి.యు.తో పాటు వివిధ వార్డులకు ఆక్సిజన్ సరఫరా చేసేలా ఏర్పాట్లు చేశారు. ఇందుకు అవసరమైన సిలిండర్లను రక్తశుద్ధి కేంద్రం పక్కనే భద్రపరిచి అక్కడి నుంచి పైపులైను ద్వారా వార్డులకు సరఫరా చేస్తున్నారు. దురదృష్టవశాత్తూ ఏదైనా ఘటన జరిగితే పరిస్థితి ఏమిటన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. నూతన భవనంలోకి ఆక్సిజన్ సరఫరా చేసేలా పైపులైను ఏర్పాటు చేయాలని గతంలో ప్రతిపాదించారు. దీని కోసం ప్రత్యేక నిధులు విడుదల చేస్తే తప్ప నిర్మాణం జరిగే అవకాశం లేదు. దీనికంటే ప్రత్యేకంగా లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు ఉత్తమమని సంబంధిత ఉన్నతాధికారులు సూచించడంతో దానినే ఏర్పాటు చేయాలంటూ ఆసుపత్రి వర్గాలు ఉన్నతాధికారులకు నివేదించాయి.

లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటు కోసం నివేదించాం

కొవిడ్ సమయంలో గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన పి.ఎస్.సి. ఆక్సిజన్ ప్లాంటు కంటే అవసరమైన ఒత్తిడితో పాటు తక్కువ వ్యయంతో ఉత్పత్తి జరిగేలా లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి నివేదించాం. పి.ఎస్.సి. ప్లాంటు నిర్వహణ వ్యయం ఎక్కువ కావడం, ఆక్సిజన్ ప్లాంటు నుంచి పైపులైను నిర్మాణానికి నిధులు ఎక్కువ అవసరం కానున్న నేపథ్యంలో లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు ఉత్తమమని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ఈ మేరకు చర్యలు తీసుకుంటాం. డాక్టర్ హిమబిందుసింగ్, ప్రిన్సిపల్, ప్రభుత్వ వైద్య కళాశాల, గోదావరిఖని

## స్వశక్తి సంఘాలకు రుణ లక్ష్యం ఖరారు

జగిత్యాల : రాష్ట్రప్రభుత్వం టీసెర్ప్ మహిళా స్వశక్తి సంఘాలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులింకేజీ రుణలక్ష్యాన్ని ఇటీవలే నిర్దేశించింది. జిల్లాలోని 18 మండలాల్లో 12,632 సంఘాలకు రూ.765.66 కోట్ల లింకేజీ రుణాన్ని మంజూరిచ్చేలా



ప్రణాళికను రూపొందించారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో నిర్దేశిత లక్ష్యాన్నిదాటి రుణాలను పంపిణీ చేయగా రికవరీలోనూ ప్రగతిని సాధించారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ నిర్దేశిత రుణలక్ష్యాన్ని పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇదివరకు ప్రభుత్వం ద్వారా రుణాలను తీసుకున్న వారందరూ తమ ఆదాయాన్ని అభివృద్ధి చేసుకునేలా నూనెలు, పొడుల తయారీ, కిరాణాలు, పప్పుల మిల్లులు, ఇతరత్రా ఉపఉత్పత్తుల తయారీకిగాను భిన్నమైన యూనిట్లను నెలకొల్పుకున్నారు. మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నట్లు టీసెర్ప్ జగిత్యాల ఏపీఎం వోదెల గంగాధర్ పేర్కొన్నారు. మరోవైపు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీని ప్రభుత్వం తిరిగి సంఘాల ఖాతాలో జమచేయాల్సి ఉండగా దాదాపుగా మూడేళ్లవడ్డీ పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో వడ్డీ చెల్లిస్తామని, వడ్డీలేని రుణ పథకాన్ని చేపడతామన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన అమలుతో సంఘాలకు మరింతగా ప్రోత్సాహకరంగా మారనుంది.

# విద్యా సంస్థల్లో ప్రగతి ఉషస్సు!

కరీంనగర్: ఏటా రాష్ట్ర బడ్జెట్‌లో అరకొర కేటాయింపులతో ఇబ్బంది పడుతున్న శాతవాహన విశ్వవిద్యాలయానికి పీఎం ఉష నిధులు మంజూరవడం ఊరటనిచ్చింది.. మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులు ఉపయోగపడతాయని విశ్వవిద్యాలయ అధికారులు భావిస్తుండగా.. సౌకర్యాలు మెరుగుపరచాలని విద్యార్థులు కోరుతున్నారు.. విశ్వవిద్యాలయం అంటే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే ప్రాంగణం.. నాణ్యమైన పట్టభద్రులను అందించడం వీటి లక్ష్యం కావాలి. మౌలిక వసతులు బాగుండి.. నిపుణులైన ఆచార్యులు ఉన్నప్పుడే అది సాధ్యమవుతుంది. ఇటీవల శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ.20 కోట్లు ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ (పీఎం-ఉష) కింద కేంద్రం మంజూరు చేసింది. ఎస్‌యూ పరిధిలోని కరీంనగర్, జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాలలకు చెరో రూ.5 కోట్లు మంజూరయ్యాయి. డిగ్రీ కళాశాలల ప్రతిపాదనలు : పీఎం ఉష నిధులతో చేపట్టాల్సిన పనులకు ఆయా డిగ్రీ కళాశాలలు ప్రిన్సిపల్స్ ప్రతిపాదనలు పంపారు. కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు




రూ.3.90 కోట్లతో అదనపు తరగతి గదుల భవనం, మిగిలిన నిధులతో 50 కంప్యూటర్లు, ఇంటరాక్ట్ బోర్డులు కావాలని ఇండెంట్ పెట్టారు. జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ నిర్మాణానికి, కంప్యూటర్లకు, అదనపు భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించారు.

ఇన్‌ఛార్జి వీసీ పాలనతో.. : విశ్వవిద్యాలయానికి ప్రస్తుతం ఇన్‌ఛార్జి ఉప కులపతి ఉండటంతో ఇంకా ప్రతిపాదనలు ఆమోదం పొందలేదు. మే 21తో రెగ్యులర్ వీసీ పదవీ కాలం ముగియడంతో సీనియర్ ఐఏఎస్ అధికారి సురేంద్రమోహన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ప్రతిపాదనలపై ఆయన సంతకం అవసరముండటంతో హైదరాబాద్‌కు పంపించారు. ఆయన ఆమోదిస్తే ప్రతిపాదనలు వెల్లడవనున్నాయి.

విద్యార్థులు కోరుకుంటున్నవిలా..

విద్యార్థులు, విద్యార్థినులకు ప్రస్తుతమున్న వసతి గృహాలు సరిపోవడం లేదు. వీరికి వేర్వేరుగా రెండు భవనాల నిర్మాణం అవసరం.

బీఈడీ, లా కళాశాలలకు భవనాలు నిర్మించి విశ్వవిద్యాలయ పరిధిలోనే నిర్వహించాలి.

అనుమతికి పంపాం : విశ్వవిద్యాలయంలో మౌలిక వసతుల కోసం ప్రతిపాదనలు తయారు చేసి ఇన్‌ఛార్జి వీసీ సురేంద్రమోహన్ అనుమతి కోసం పంపించాం. ఆయన ఆమోదించగానే ప్రతిపాదనలు వివరిస్తాం.
– వరప్రసాద్, రిజిస్ట్రార్, శాతవాహన విశ్వవిద్యాలయం.

## కళాశాల నిధులు పక్కదారి..!

ఆత్మకూర్ : మండలంలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి మంజూరైన నిధులు పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన నిధుల దుర్వినియోగంపై తెలిసిన వివరాల ప్రకారం.. 2016-17 విద్యా సంవత్సరంలో జూనియర్ కళాశాలలో వివిధ అభివృద్ధి పనులు, ట్యూషన్ ఫీజుల చెల్లింపుల కోసం సుమారు రూ.4 లక్షలు మంజూరుకాగా వాటిని ఖర్చు చేయకుండా అక్రమాలకు పాల్పడ్డట్లు తెలిసింది. నెమ్మికల్ గ్రామీణ వికాస్ బ్యాంకులో ఉన్న నిధులను సమీప ఎస్‌బీఐలో ఖాతా కలిగిన కళాశాలకు సంబంధం లేని ఓ వ్యక్తిపేరు మీదకు బదలాయించినట్లు సమాచారం. ఆ వ్యక్తి ఖాతాలో జమైన నిధుల్లో రూ.3 లక్షలను చెక్కు



ద్వారా కళాశాలకు చెందిన వారు డ్రా చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నిధులు విడుదల చేసిన కొద్ది నెలలకే ఆ వ్యక్తి అదే కళాశాలలో అతిథి అధ్యాపకుడిగా విధుల్లో చేరినట్లు సమాచారం. కళాశాల నిధులను స్వాహా చేశారంటూ కొందరు కొద్దినెలల క్రితం ఇంటర్‌బోర్డు సెక్రటరీకి ఫిర్యాదు చేశారు. విచారణ నిర్వహించి నివేదిక పంపించాలంటూ అక్కడి నుంచి జిల్లా ఇంటర్ బోర్డు అధికారిని ఆదేశించారు. దీంతో గత వేసవిలో విచారణ కోసం డీఐఈఓ కళాశాలకు రాగా పరీక్షల సమయం కావడంతో పూర్తిస్థాయి లో విచారణ సాగలేదు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ బోర్డు అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ.. కళాశాల నిధుల స్వాహా అంశంపై విచారణ త్వరలోనే పూర్తి చేస్తానన్నారు. పూర్తి వాస్తవాలు విచారణలో తేలుతాయని పేర్కొన్నారు.

## పైకి రాని జలం..!

నల్గొండ : జిల్లాలో జూన్‌లో వర్షపాతం సాధారణం కన్నా ఎక్కువ కురిసింది. కానీ సగటు భూగర్భజలమట్టం ఆ స్థాయిలో పెరగకపోవడం లేదు. మే నెలలో జిల్లాలో 10.83 మీటర్ల లోతులో సగటు జలమట్టం ఉండగా.. జూన్ నెలాఖరు వరకు 10.11 మీటర్లకు చేరింది. పెరిగిన నీటి మట్టం 0.73 మాత్రమే. గతేడాది ఇదే నెలలో 7.65 మీటర్లలోతులో జలమట్టం ఉంది. గతేడాది కన్నా జూన్ మొదటి వారంలో ఆశించిన వర్షాలు కురిశాయి. జూన్‌లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదుకావడంతో నీరు భూమిలోకి ఇంకక వాగులు, వార్లతో పాటుగా చెరువులు, కుంటల్లోనూ భూగర్భ జలమట్టం పెరగట్లేదు. ఇదే తరుణంలో జిల్లాలకు నీరందించే సాగర్, ఏఎమ్మార్పీ ప్రాజెక్టులకు నీరు రాలేదు. ప్రస్తుతం భూగర్భ జలాల ఆధారంగానే రైతులు వరినార్లు పోయటం, ఇతర సాగుపనులను చేపడుతున్నారు. జులైలో తగిన వర్షం కురిస్తేనే జలమట్టం పెరిగే అవకాశం ఉంది.

# సరదాలకు విరామం.. కొలువుకు యత్నం



కరీంనగర్ : అమ్మాయిలు ఎంత చదివినా వంటింటికే పరిమితం అనేది ఒకప్పటి మాట. పెళ్లయితే చాలు కుటుంబానికే పరిమితమయ్యేవారు. కాలం మారింది. ఒకరి సంపాదన సరిపోని పరిస్థితి. కుటుంబ అవసరాలూ పెరిగాయి. ఇంత చదివి నాలుగు గోడల మధ్య ఉండలేక కుటుంబానికి తోడుగా.. సర్కారు కొలువు సాధించాలనే సంకల్పంతో పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఇటీవల గురుకుల పరీక్ష రాసిన వారు.. ఇప్పుడు డీఎస్సీ, గ్రూప్-2కు సిద్ధమవుతున్నారు. అర్హత ఉన్న అతివలు పిల్లలు పుట్టిన తర్వాత కొలువుల బాట పట్టారు. కుటుంబాలకు కాస్త విరామమిచ్చి ఇతర జిల్లాల నుంచీ వచ్చారు. రేయింబవళ్లు పోటీ పడి చదువుతున్నారు. కరీంనగర్ జిల్లా గ్రంథాలయానికి వచ్చి చదువుతున్నారు.

**త్రుటిలో గురుకుల ఉద్యోగం కోల్పోయా..**

మాది వ్యవసాయ కుటుంబం. మా ఆయన వ్యాపారం చేస్తారు. నేను ఎంఏ, బీఈడీ పూర్తి చేశా. గురుకుల టీచర్ ఉద్యోగానికి పరీక్ష రాశా. ఒక పోస్టుకు ఇద్దరిని పిలిచారు. అక్కడ నేను ఎంపిక కాలేదు. ప్రస్తుతం డీఎస్సీకి సిద్ధమవుతున్నా. సమయం తక్కువగా ఉంది. ఒక పరీక్ష తర్వాత మరో దానికి కొంత విరామం ఇస్తే బాగుండేది. ఆగస్టు మొదటి వారంలో గ్రూప్స్ పరీక్షలు, జులై 18 నుంచి ఆన్‌లైన్‌లో డీఎస్సీ పరీక్షలు ఉన్నాయి. టెట్ తర్వాత కనీసం 45 రోజుల సమయం కూడా లేదు.
– పద్మ, జగ్గరావుపల్లి, రాజన్న సిరిసిల్ల

**అద్దె ఇంట్లో ఉండి..**

మా అమ్మ బీడీలు చుడుతూ, నాన్న వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి డీఈడీ వరకు చదివించారు. పెళ్లి చేశారు. మా ఆయన కిరాణ దుకాణం నడిపిస్తారు. ఎంతోకాలంగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నాం. అవకాశం వచ్చింది. టీచర్ పోస్టులు పెంచడంతో పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాలనే కరీంనగర్‌లో అద్దె ఇంట్లో ఉండి చదువుకుంటున్నా. రోజంతా గ్రంథాలయంలో అందరితో కలిసి చదువుతున్నా. ఈ అవకాశం పోతే మళ్లీ డీఎస్సీ పడే సరికి పరీక్ష రాసే వయసు అర్హత కోల్పోతామనే భయం ఉంది.
– ఎ.మౌనిక, నందిపల్లి, జగిత్యాల

మేము ఇద్దరం కలిసి చదువుతున్నాం

నేను, మా వారు (రమేష్) ఇద్దరం గ్రంథాలయానికి వస్తున్నాం. మేము పెళ్లి చేసుకున్న తర్వాత ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పని చేశాం. డీఎస్సీ ప్రకటనతో ప్రైవేటు ఉద్యోగాలు బంద్ చేశాం. మా ఇద్దరి పిల్లలను మా అమ్మానాన్నల వద్ద ఉంచాం. మాది రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల. కష్టపడి ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో కరీంనగర్‌లో అద్దెకుంటూ గ్రంథాలయంలో చదువుకుంటున్నాం. ఉదయం నుంచి రాత్రి వరకు ఇక్కడే ఉంటున్నాం.
– మాలవోతు సునీత, మానాల, రాజన్న సిరిసిల్ల జిల్లా

అమ్మానాన్నల వద్ద పిల్లలు..

డీఎస్సీకి పోటీ ఎక్కువగా ఉంది. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనే నేను, మా ఆయన చదువుతున్నాం. అమ్మానాన్నలు కరీంనగర్ శివారు మల్కాపూర్ లక్ష్మీపూర్‌లో ఉంటారు. మా పాప, బాబులు వారితోనే ఉంటున్నారు. నేను రోజు లక్ష్మీపూర్ నుంచి ఉదయం 9 గంటలకు గ్రంథాలయానికి వచ్చి సాయంత్రం 6 వరకు చదువుకుంటున్నా. మా ఆయన సురేష్ కూడా జగిత్యాలలో ఉండి స్కూల్ అసిస్టెంట్ కోసం సన్నద్ధమవుతున్నారు.
– ఎన్.రజిత, జగిత్యాల

సమయం తక్కువగా ఉంది

2023 డీఎస్సీ ప్రకటనతోపాటు ఇప్పుడు అదనంగా మరో అయిదు వేల పోస్టులు పెంచడం హర్షణీయం. తక్కువ సమయం ఉండటంతో ఇబ్బందిగా ఉంది. మొదట నేను ఎంబీఏ చేసి ఒక చిన్న ఉద్యోగం చేశా. ఈ ఉద్యోగాలు అనుకూలం కాదని డీఈడీ, బీఈడీ చేశా. ఇప్పుడు స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ రాస్తున్నా. నాకు ఇద్దరు పిల్లలు. గ్రంథాలయంలోనే ఎక్కువ సమయం ఉండి చదువుకుంటున్నా.
– నీరూష తేజస్విని, కరీంనగర్

# నిత్యావసరాలు ధరలు పైపైకి




పెద్దపల్లి : రోజురోజుకూ నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. డీజిల్, పెట్రోల్, బియ్యం, పప్పులు, కూరగాయల ధరలు ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. మరోవైపు నిత్యావసర వస్తువుగా మారిన ఫోన్ రీఛార్జ్‌కు సంబంధించి అన్ని ప్రముఖ టెలికాం సంస్థలు సైతం అమాంతం ధరలు పెంచడమే కాకుండా గతంలో 28 రోజులకు టారిఫ్ ఉంటే ప్రస్తుతం 20 రోజులకే పరిమితం చేశాయి. ఇవన్నీ పేద, మధ్య తరగతి వర్గాల వారి ఆర్థిక స్థితిగతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వ పరంగా చౌకధరల దుకాణాల ద్వారా నిత్యం అవసరమయ్యే ఈ సరకులను రాయితీ ధరలకు విక్రయించి దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న ప్రజలను ఆదుకోవాల్సి ఉన్నప్పటికి కేవలం దొడ్డు బియ్యం ఉచితంగా ఇచ్చి చేతులు దులుపుకొంటోంది. చక్కెర, గోధుమలు వంటివి అంత్యోదయ అన్నపూర్ణ కార్డులున్నవారికి మాత్రమే అప్పుడప్పుడూ పంపిణీ చేస్తున్నారు. పీఎంసీ (ప్రైస్ మానిటరింగ్ కమిటీ) దాదాపుగా రెండేళ్లుగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సమావేశాలు నిర్వహించడం లేదు. పెరిగిపోతున్న ధరలు నియంత్రించేందుకు ఏ కమిటీ సక్రమంగా పనిచేయడం లేదు. ధరల పర్యవేక్షణ కమిటీకి ఛైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా జిల్లా పౌరసరఫరాల అధికారి వ్యవహరిస్తారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యాన, మార్క్‌ఫెడ్, పౌరసరఫరాల శాఖ సంస్థ డీఎం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో పాటు నిత్యావసర సరకులతో సంబంధం ఉన్న అధికారులు సభ్యులుగా ఉంటారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ కమిటీ ప్రతినెలా సమావేశం నిర్వహించి ధరలు, విక్రయాలపై చర్చించాలి. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి సరకులు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి. ధరలు మరింత పెరిగే అవకాశం ఉంటే ప్రభుత్వ పరంగా కేంద్రం ఏర్పాటు చేయించి ప్రజలకు సరకులు విక్రయించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారులు సిండికేట్ అవుతుండటంతో ధరలు అమాంతం పెరుగుతున్నాయి. రిటైల్ వ్యాపారుల వద్ద సిండికేట్ లేకపోవడం, ఒకరు తక్కువ ధరల్లో, మరొకరు ఎక్కువ ధరల్లో విక్రయిస్తుండటంతో అక్కడక్కడా ధరల పెరుగుదలలో వ్యత్యాసం కనిపిస్తోంది. బియ్యం, నూనె, ఉల్లిగడ్డ, పప్పులను వ్యాపారులు గోదాముల్లో నిల్వ చేసి ధరలు పెరుగుతుండే క్రమంలో ఎక్కువ ధరలతో విక్రయిస్తుంటారు.

బియ్యం నాణ్యతను బట్టి వ్యాపారులు ధర అమాంతం పెంచేస్తున్నారు. ఈ ధరలు రెండు నెలలుగా పెరుగుతూనే ఉన్నాయి.

భారత్ బియ్యం బస్తా కనిపించడం లేదు

సన్నబియ్యం మార్కెట్‌లో కిలో రూ.65 వరకు ఉంటోంది. కేంద్రం కిలో రూ.29కే భారత్ రైస్ పేరుతో పదికిలోల బస్తాలను మార్కెట్‌లో విక్రయిస్తున్నామని చెబుతున్నప్పటికీ ఎక్కడా కనిపించడం లేదు. అప్పుల్లో బతకాల్సి వస్తుంది. ధరల నియంత్రణపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
– మహేందర్, చిరుద్యోగి, శాంతినగర్

రేషన్ దుకాణాల్లో పంపిణీ చేయాలి

నెలకు రూ.5 వేల వరకు ఖర్చు చేస్తే తప్ప నెలవారీ సామగ్రి వచ్చేలా కనిపించడం లేదు. కూరగాయలకు వారానికి రూ.500 వరకు వెచ్చించాల్సి వస్తుంది. గతంలో 9 రకాల వస్తువులను రేషన్ దుకాణాల్లో రాయితీ ధరలకు ఇచ్చేవారు. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలి.– రజిత, గృహిణి, పెద్దపల్లి

## అమ్ముడు పోవు.. జీవనం సాగదు

చౌటుప్పల్ : చేనేత కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని ఇంటిల్లిపాదీ శ్రమించి మగ్గాలపై నేసిన కళాత్మక వస్త్రాలివి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాభైకి పైగా చేనేత పారిశ్రామిక సహకార సంఘాలు నేతన్నలకు నూలు, రంగులు, రసాయనాలు సరఫరా చేసి మగ్గాలపై వస్త్రాలు తయారు చేయిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో సుమారు రూ.పది కోట్ల విలువైన చేనేత వస్త్రాలు సహకార సంఘాల్లో నిల్వ ఉన్నాయి. ఒక్క చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని రూ.1.30కోట్ల విలువైన వస్త్రాలు నిల్వ ఉన్నాయి. వీటిని నేసినందుకు కూలి డబ్బు ఇవ్వాలని అడిగితే మీరు నేసిన వస్త్రాలు 'టెస్కో' కొనుగోలు చేయకపోవడంతో ఇక్కడే నిల్వ ఉన్నాయని సహకార సంఘాల్లోని సిబ్బంది సమాధానమిస్తున్నారని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. వస్త్రాలు నేసినందుకు కూలి డబ్బు కోసం కార్మికులు తొమ్మిది నెలలుగా ఎదురు చూస్తున్నారు. 'టెస్కో' తనకు అవసరమైన వస్త్రాల ఉత్పత్తి కోసం చేనేత సహకార సంఘాలకు పని కేటాయించింది. ఆ ప్రకారం సహకార సంఘాలు వారి సభ్యులతో మగ్గాలపై వస్త్రాలను తయారు చేయించారు. వాటిని టెస్కో డబ్బు చెల్లించి కొనుగోలు చేయాల్సి ఉండగా గత సంవత్సరం సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు ఇటు వైపే రాలేదు. నేసిన వస్త్రాలే అమ్ముడు పోలేదని తమకు సహకార సంఘాలు పని కల్పించడం లేదని, తామెలా బతకాలని చేనేత కార్మికులు ఆవేదన చెందుతున్నారు. నిల్వ ఉన్న వస్త్రాలన్నీ నగదు చెల్లించి టెస్కో ద్వారా కొనుగోలు చేయించాలని చేనేత మంత్రి, కమిషనర్‌లకు సహకార సంఘాల పర్సన్ ఇన్‌ఛార్జీలము విన్నవించుకున్నామని కొయ్యలగూడెం చేనేత సంఘం పర్సన్ ఇన్‌ఛార్జి గడ్డం జయశంకర్‌కు తెలిపారు.

# గుర్తింపు పత్రానికి పోరాటం

గోదావరిఖని : గుర్తింపు పత్రం కోసం యాజమాన్యంపై పోరాటానికి గుర్తింపు సంఘం సిద్ధమవుతుంది. ఈ నెల 18న కార్మిక శాఖకు ఫిర్యాదు చేసేందుకు నిర్ణయించింది. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఏడు నెలలు కావస్తున్నా యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వకుండా జాప్యం చేస్తోంది. కేంద్ర కార్మిక శాఖ సంచాలకులను కలిసి యాజమాన్యం తీరుపై ఫిర్యాదు చేసేందుకు నాయకులు సిద్ధమయ్యారు. 2023, డిసెంబరు 27న గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఏఐటీయూసీ అయిదు డివిజన్‌లలో విజయం సాధించి సింగరేణి వ్యాప్తంగా అత్యధిక ఓట్లు సాధించడంతో గుర్తింపు సంఘంగా ప్రకటించారు. ఆరు డివిజన్‌లలో ఐఎన్టీయూసీ విజయం సాధించినప్పటికీ ఓట్ల పరంగా తక్కువగా రావడంతో ప్రాతినిధ్య సంఘానికి పరిమితమైంది. కేంద్ర కార్మిక శాఖ రెండు నెలల తర్వాత గుర్తింపు పత్రాన్ని యాజమాన్యానికి పంపించింది. దీనిపై యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు చెబుతున్నా ఇప్పటి వరకు ఏఐటీయూసీకి పత్రాలను అప్పగించలేదు.

కాల పరిమితిపై సందిగ్ధమా? గుర్తింపు కార్మిక సంఘం ఎంత కాలం ఉండాలన్న దానిపై స్పష్టత లేకపోవడం వల్లే అధికారిక పత్రాలను అందజేయలేకపోతుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



ఎన్నికల సమయంలో ఎంత కాలం గుర్తింపు సంఘం ఉండాలన్న దానిపై అన్ని కార్మిక సంఘాలు అభిప్రాయాలను చెప్పాయి. సీఐటీయూ తప్పా అన్ని సంఘాలు నాలుగేళ్ల కాలపరిమితి ఉండాలని తమ అభిప్రాయాలను వెల్లడించాయి. సీఐటీయూ మాత్రం రెండేళ్ల కాలపరిమితితోనే ఎన్నికలు నిర్వహించాలని తెలిపింది. అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే ఎన్నికలు నిర్వహించారు. ఈ విషయంలోనే కేంద్ర కార్మిక శాఖ స్పష్టత ఇవ్వలేకపోయిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాని ఫలితంగానే గుర్తింపు పత్రం ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నట్లు భావిస్తున్నారు.

సమస్యలపై చర్చించే అవకాశం లేకుండా పోయింది

గుర్తింపు పత్రం కోసం సింగరేణిపై పోరాటం తప్పదు. మరీ ఇంత సమయం తీసుకోవడంపై కేంద్ర కార్మిక శాఖ సంచాలకుల దృష్టికి తీసుకెళ్లాం. 18న కలిసి యాజమాన్యం తీరుపై ఫిర్యాదు చేయనున్నాం. గుర్తింపు పత్రం అధికారికంగా ఇవ్వకపోవడం వల్ల కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో చర్చించే అవకాశం లేకుండా పోతుంది. గుర్తింపు సంఘంతో నిర్వహించే నిర్మాణాత్మక, జేసీసీ సమావేశాలు కూడా లేవు.– వి.సీతారామయ్య, ఏఐటీయూసీ నాయకుడు

## మీనం.. సకాలంలో చేరేనా?

సిరిసిల్ల: మత్స్యకారుల జీవనోపాధికి ఎప్పటిమాదిరిగానే వంద శాతం రాయితీపై చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఏటా ఏప్రిల్, మే నెలల్లోనే టెండర్ల ప్రక్రియ పూర్తయ్యేది. జులై నుంచి సెప్టెంబరు వరకు జలాశయాలు, చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని బట్టి చేప పిల్లలు వదులుతారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ పథకం కొనసాగింపుపై స్పష్టత రాలేదు. దీంతో మత్స్యకారుల్లో సందిగ్ధం నెలకొంది. రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ఇటీవల ప్రభుత్వానికి చేప పిల్లల సరఫరాకు టెండర్లను ఆహ్వానించారు. ఈ నెల 23తో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. జలాశయాలు, చెరువుల్లో నీటి లభ్యతను బట్టి పంపిణీ చేస్తారు.

ఉమ్మడి జిల్లాలో 772 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలున్నాయి. వాటిలో 53,859 మంది సభ్యులున్నారు. 2023-24 సంవత్సరంలో 6.08 కోట్ల చేప పిల్లల పంపిణీ జరిగింది. ఉమ్మడి జిల్లాలో చేప పిల్లలను సరఫరా చేసే గుత్తేదారులు లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుత్తేదారులు ఏటా టెండర్లలో అవకాశం దక్కించుకుంటున్నారు. అయితే వీటిని ఆయా సంఘాలకు పంపిణీ చేయడంలో వ్యత్యాసం ఉంటుంది. దీనిపై గతంలో చాలా సార్లు ఫిర్యాదులు సైతం వెళ్లాయి. నిర్దేశించిన లక్ష్యానికి సరిపడా లేక తక్కువ సంఖ్యలో ఇస్తుండటంతో మత్స్యకారులు ఆందోళనకు దిగిన సంఘటనలూ ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎకో హేచరీ ద్వారా ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ యంత్రాంగం గుత్తేదారులపైనే ఆధారపడుతోంది. వీరు జులై చివరి వారం నుంచి పంపిణీ చేయాల్సి ఉంది. కానీ ప్రస్తుతం జలాశయాలు, చెరువుల్లో నీటి సామర్థ్యం అంతంత మాత్రంగానే ఉండటంతో పంపిణీ మరింత జాప్యం జరిగే అవకాశం ఉంది. ఈసారైనా అధికారులు పక్కాగా చర్యలు చేపట్టి నాణ్యమైన విత్తనం పంపిణీ చేయాలి.

ప్రభుత్వ ఉత్పత్తి నామమాత్రమే

దిగువ, ఎగువ మానేరు జలాశయాల సమీపంలో జాతీయ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలున్నాయి. ఇక్కడ ఎకో హేచరీలో చేప పిల్లలను పెంచుతున్నారు. దిగువ మానేరు జలాశయం సమీపంలోని ఉత్పత్తి కేంద్రంలో 8 కోట్ల చేప పిల్లలను ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంది. దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వమే సొంతంగా పంపిణీ చేసే వీలుంది. ఎగువ మానేరులో 30 లక్షల పిల్లలను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. ఏటా ఇక్కడ ఉత్పత్తి చేసినవి, టెండర్ల ప్రక్రియలో తక్కువ కేటాయింపులు జరిగిన చోటకు పంపిస్తున్నారు. మరోవైపు ఈ కేంద్రాల్లో సరైన వసతులు, సిబ్బంది నియామకం, ప్రభుత్వం నుంచి అరకొర నిధుల కేటాయింపుతో నిర్వహణ లేదు.

నీటి లభ్యత అంతంత మాత్రమే

ఉమ్మడి జిల్లాలో శ్రీపాద ఎల్లంపల్లి, మధ్యమానేరు, దిగువ మానేరు, ఎగువమానేరు, అన్నపూర్ణ జలాశయాలతోపాటు 3,235 చెరువులు ఉన్నాయి. జలాశయాల్లో ప్రస్తుతం నీటి లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చాలా చెరువులు బోసిపోయి ఉన్నాయి. ఈ నెలలో సాధారణ వర్షాలు పడితే జలకళ సంతరించుకుంటుంది. సగానికి పైగా నీరుంటేనే పంపిణీకి అవకాశం ఉంటుంది. ఏడేళ్లుగా జరుగుతున్న పంపిణీ ప్రక్రియ సెప్టెంబరు నెలాఖరు వరకు కొనసాగుతోంది.

పారదర్శకంగా పంపిణీ

టెండర్ల ప్రక్రియ పూర్తయినా జలాశయాలు, చెరువుల్లో సగానికి పైగా నీరు చేరిన తర్వాతే పంపిణీ జరుగుతుంది. ఇప్పటికే లక్ష్యాలను నిర్దేశించాం. ప్రభుత్వ నిబంధన ప్రకారం మత్స్య సహకార సంఘాల పర్యవేక్షణలోనే పిల్లలను వదులుతాం. పారదర్శకంగా పంపిణీ చేస్తాం. లోటు పాట్లు ఉంటే లబ్ధిదారులు మా దృష్టికి తీసుకురావాలి. లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.
– శివప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి, రాజన్న సిరిసిల్ల

ఉమ్మడి జిల్లాలో జలాశయాలు: 4
చేప పిల్లలు వదిలే చెరువులు: 3,235
మత్స్య సహకార సంఘాలు: 772 సంఘాల్లో సభ్యులు: 53,859
2023-24లో పంపిణీ చేసిన చేప పిల్లలు: 6.08 కోట్లు

## అదనపు కట్టడాలకు మదింపు

కరీంనగర్ : జిల్లాలోని కరీంనగర్ నగర పాలక సంస్థతో పాటు పురపాలికల్లో ఆస్తి పన్ను పరిధిలోకి రాని అదనపు కట్టడాలను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. అయిదారు ఏళ్లుగా ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో నిర్వహించకపోగా, భువన్ సర్వే సమయంలో కొన్ని ఇళ్లను ఆన్‌లైన్ ద్వారా మదింపు చేశారు. ఏటా పాత ఇళ్లను కూల్చి కొత్తగా నిర్మించుకోవడం, ఉన్న భవనాలపైనే అంతస్తులు నిర్మించుకుంటున్నారు. నివాసిత భవనాలను ఆధునికీకరించి వాణిజ్య భవనాలుగా మార్చుకుంటున్నారు. వీటన్నింటికి పాత అస్తిపన్ను మాత్రమే ఉంటుంది. పురపాలికలకు ఆదాయం రాకుండా పోతుండగా, పన్ను మదింపులో తేడాలు ఉంటుండటంతో ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అదనపు కట్టడాలకు ఆస్తి పన్ను మదింపు చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసే కార్యక్రమాన్ని తీసుకున్నారు.

16 బృందాల ఏర్పాటు

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో ఏటా వెయ్యి ఇళ్లకు పైగా కొత్తగా నిర్మించుకుంటున్నారు. 70 శాతం పట్టణ ప్రణాళిక ద్వారా అనుమతులు తీసుకుంటుండగా మిగతా 30 శాతం అనధికారిక, అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. అనుమతులు తీసుకున్న వాటికి, అనధికారికంగా ఉన్న వాటికి ఇంటి నంబర్ల కోసం వస్తుండగా వాటికి భవన విస్తీర్ణం మేరకు పన్ను మదింపు చేస్తున్నారు. పాత ఇళ్లు, అదనపు కట్టడాలకు సంబంధించినవి మాత్రం ఆస్తి పన్ను పరిధిలోకి రావడం లేదు. ఇలాంటివి గుర్తించేందుకు నగర వ్యాప్తంగా 16 బృందాలు ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ముగ్గురు ఉద్యోగులు ఉంటున్నారు. వీరంతా రెవెన్యూ డివిజన్ల వారీగా సర్వే చేస్తున్నారు. కొలతలు



నిర్వహించి ఆస్తి పన్ను మదింపు చేయనున్నారు.

పెరగనున్న ఆదాయం

పాత ఇళ్లకు ఎప్పటిలాగే ఆస్తిపన్ను ఉండనుండగా అదనంగా నిర్మించుకున్న భవనాలు, అంతస్తులు, నివాసితం నుంచి వాణిజ్య అవసరాలకు మార్చుకున్న భవనాలకు తిరిగి కొలతలు నిర్వహిస్తుండటంతో వీటికి సంబంధించిన పన్ను పెరగనుంది. నగర, పురపాలికలకు సైతం ఆదాయం పెరుగుతుందని భావిస్తున్నారు. నగరంలో ఇలాంటి కట్టడాలు అనేకం ఉండగా వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని కార్పొరేటర్లు పలుమార్లు కౌన్సిల్ సమావేశాల్లో ప్రస్తావించారు. తద్వారా మరో రెండు కోట్ల ఆదాయం పెరిగే అవకాశమున్నట్లు సమాచారం. ఇప్పటికే విలీన కాలనీల్లో పన్ను మదింపు పూర్తయ్యింది. భువన్ యాప్‌లో ఇళ్లను నిక్షిప్తం చేయడంతో కొలతల ఆధారంగా పన్ను చెల్లిస్తున్నారు.

15 రోజుల్లో పూర్తికి ఆదేశించాం

అదనపు కట్టడాల మదింపు అనేది నిరంతర ప్రక్రియ. నగర వ్యాప్తంగా ఒకేసారి సర్వే చేసేందుకు బృందాలు ఏర్పాటు చేశాం. 15 రోజుల్లో పూర్తి చేసేలా ఆదేశించాం. ఇప్పటివరకు 220 అదనపు కట్టడాలు గుర్తించి ఆన్‌లైన్‌లో కొలతలు నమోదు చేశాం.

## మత్తు వదిలించే కేంద్రాలెక్కడ?

ఆదిలాబాద్ : మాదక ద్రవ్యాలు, మద్యం తదితర మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన బాధితులను ఆ వ్యసనం నుంచి బయటపడేయ దానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఉమ్మడి జిల్లాలో డీ అడిక్షన్ కేంద్రం ఆదిలాబాద్‌లో మాత్రమే ఉంది. మిగతా మూడు జిల్లాల్లో కేంద్రాలే లేవు. ఆదిలాబాద్‌లో డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఫర్ విలేజ్ ఎన్విరాన్‌మెంట్(డోవ్) సంస్థ ఐఆర్‌సీఏ(ఇంటిగ్రేటెడ్ రిహాబిటేషన్ సెంటర్ ఫర్ అడిక్షన్) కేంద్రాన్ని నిర్వహిస్తోంది. నిర్మల్, కుమురంభీం, మంచిర్యాల జిల్లాల నుంచి బాధితులను పోలీసులు ఆదిలాబాద్‌లోని డోవ్ కేంద్రానికే తరలిస్తుంటారు. ఏటా మత్తు పదార్థాలకు బానిసవుతున్న వారు వేలల్లో ఉన్నా జిల్లాకో కేంద్రం కూడా ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వానికి మద్యం అమ్ముకొని ఖజానా నింపుకోవడంపై ఉన్న శ్రద్ధ వారి ఆరోగ్యంపై లేదనే విమర్శలున్నాయి. డోవ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల 15 మంది చొప్పున ఏడాదికి దాదాపు 180 మంది బాధితులకు ఈ కేంద్రంలో కౌన్సెలింగ్, మానసిక, శారీరక చికిత్సలను అందిస్తున్నారు. 2005లో ఏర్పాటైన ఈ కేంద్రంలో ఇప్పటి వరకు దాదాపు 3,500 మంది బాధితులకు సేవలందించారు. తరచూ గ్రామాల్లో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తూ మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఆదిలాబాద్ రిమ్స్‌లో మరో కేంద్రం గతేడాది జూన్‌లో మంజూరు అయినా ఆశించిన స్థాయిలో మాత్రం సేవలందించలేకపోతోంది.

పల్లె, పట్టణం తేడా లేకుండా..

ఉమ్మడి జిల్లాలోని పలు మండలాలు మహారాష్ట్రకు దగ్గరగా ఉండటంతో గంజాయి, గుట్కా వాడకం ఎక్కువగా ఉంటోంది. పల్లెపల్లెకు, వాడవాడలా మద్యం గొలుసు దుకాణాలు వెలిసి యువత వీటికి బానిసలుగా మారుతున్నారు. డోవ్ కేంద్రంలో రోజురోజుకు బాధితుల సంఖ్య పెరుగుతుండటంతో ఆ కేంద్రం నిర్వాహకులు మరో 15 పడకల కోసం కేంద్ర మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపించారు.

భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

సంవత్సరాల వారీగా పెరుగుతున్న మద్యం విక్రయాలను బట్టి చూస్తే ఎంత మంది వ్యసనానికి బానిసలుగా మారుతున్నారో అవగతమవుతుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2022తో పోల్చుకుంటే 2023లో రూ.70.03 కోట్ల అమ్మకాలు ఎక్కువగా జరిగాయి. ఈ ఏడాది అయిదు నెలల కాలంలోనే రూ.640.22 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయంటే మద్యానికి అలవాటు పడే వారి సంఖ్య ఏ మేరకు పెరిగిపోతుందో అవగతమవుతోంది. వీటికి తోడు గంజాయి, గుట్కా వ్యవసపరులు అదనం.

కౌన్సెలింగ్ నిర్వహిస్తూ.. పట్టణంలోని టీచర్స్ కాలనీలో నిర్వహిస్తున్న డోవ్ స్వచ్ఛంద సంస్థ పునరావాస కేంద్రంలో బాధితులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న చిత్రమిది. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను కథల రూపంలో తరగతి గదిలో అవగాహన కల్పిస్తారు. వారి ఆరోగ్యం మెరుగుపర్చటానికి అవసరమైన చికిత్స సైతం ఇందులో అందిస్తున్నారు. నెల రోజులపాటు వారికి కౌన్సెలింగ్ చేసి ఆ దురలవాటును మాన్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి నెల కనీసం 15 మందికి ఈ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. అవగాహన, చికిత్స అందజేస్తున్నాం చంద్రశేఖర్‌రెడ్డి, డోవ్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్‌మాదక ద్రవ్యాలకు, మద్యానికి, గంజాయికి అలవాటు పడి బానిసలుగా మారిన వారికి పునరావాసం కల్పించి కౌన్సెలింగ్ చేయటంతో పాటు వారికి చికిత్సలు, మందులు సైతం కేంద్రంలో అందజేస్తున్నాం.

# మనం ఎంత భద్రం!



కరీంనగర్ : వచ్చేది వానాకాలం.. తుపాన్ల కారణంగా బలమైన గాలులు వీస్తాయి. వారం రోజుల కిందట సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆసుపత్రి వద్ద చెట్టు కూలడంతో భర్త మృతి చెందగా, భార్యకు తీవ్రగాయాలయ్యాయి. ఆ ఘటన మరవకముందే ఆదివారం గాలివాన బీభత్సానికి రాష్ట్ర వ్యాప్తంగా స్తంభాలు, చెట్లు, హోర్డింగ్‌లు కూలడంతో 13 మంది దుర్మరణం చెందారు. ఆ ఘటనలను చూసి.. ఎంతోమంది అయ్యో అని ఆవేదన వ్యక్తం చేశారు. మన కరీంనగర్ జిల్లాలోనూ కూలడానికి సిద్ధంగా చెట్లు, స్తంభాలు, బోర్డులు ఉన్నాయి. ఈ ఘటనలను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం అప్రమత్తం కాకుంటే మన వద్ద కూడా ఇలాంటివి చోటు చేసుకునే అవకాశముంది. అధికారులు మేల్కొని పడిపోవడానికి సిద్ధంగా ఉన్న వాటిని తొలగిస్తే ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుంది. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' జిల్లా పంచాయతీ అధికారి ఎ.రవీందర్‌ను వివరణ కోరగా.. ప్రమాదకర ఇళ్లు, చెట్లు, విద్యుత్తు స్తంభాలు, హోర్డింగ్‌లను మూడు రోజుల్లోగా గుర్తించాలని క్షేత్రస్థాయి అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. అవసరమైన చోట వాటిని తొలగించాలని సూచించామని తెలిపారు.

రహదారిపై ఒరిగిన చెట్టురామడుగు మండలం వెదిర అనుబంధ గ్రామం వెంకటగిరి రైల్వే గేటు సమీపంలో చింతచెట్టు రోడ్డు వైపు ఒరిగింది. రెండేళ్ల కింద చెట్టు అడుగు భాగంలో పిడుగుపడి క్రమంగా రోడ్డు వైపు ఒరుగుతోంది. నిత్యం వందలాది వాహనాలు వెళ్లే దారిలో చెట్టు ఎప్పుడు పడిపోతుం దోనని భయంగా జనం వెళ్తున్నారు.

ఎండిన వృక్షం

శంకరపట్నం మండలం మొలంగూర్ అడ్డరోడ్డు నుంచి వీణవంక, జమ్మికుంట వెళ్లే దారిలో ఓ విత్తన కంపెనీ ముందు ఎండిన చెట్టుతో ప్రమాదం పొంచి ఉంది. నిత్యం ఈ రోడ్డుపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే లారీలు నిలుపుతుంటారు. శంకరపట్నం

గాలులు వీస్తే..మానకొండూర్ చెరువు కట్ట కింద రహదారి వెంబడి ఓ చెట్టు ఎండిపోయి కూలడానికి సిద్ధంగా ఉంది. బలమైన గాలులు వేస్తే విరిగే ప్రమాదం ఉంది. జాతీయ రహదారి కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. మానకొండూర్

శిథిలావస్థలో హోర్డింగ్

చొప్పదండి శివారులోని గుమ్లాపూర్ అడ్డరోడ్డు సమీపంలో ఉన్న ఓ హోర్డింగ్ కొంతభాగం విరిగి ప్రమాదకరంగా తయారైంది. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చొప్పదండి

ఆధారం లేని పాఠశాల బోర్డు..

కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు ప్రాథమిక ఉన్నత పాఠశాల ముందు ఉన్న నామఫలకమిది. కింద స్తంభాలకు ఎలాంటి ఆధారం లేదు. ప్రహరీ ఆధారంగా బోర్డు నిలిపారు. గాలి దుమారం వస్తే.. ఎగిరి మీద పడే ప్రమాదముంది. కరీంనగర్ గ్రామీణం

ప్రమాదకరంగా..చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామశివారులో రాష్ట్ర రహదారికి ఆనుకుని పలు చెట్లు ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. నెల కిందట కొన్ని చెట్లను నరికివేసినా వీటిని మాత్రం అలాగే వదిలేశారు. అవి ఎప్పుడు విరిగి రహదారిపై పడుతాయోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. చొప్పదండి

# ఈసారైనా దోమతెరలు పంపిణీ చేస్తారా..?



టేకులపల్లి : మరికొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుంది. ఇప్పటికే అడపాదడపా కురుస్తున్న వానలకు కొన్ని పల్లెల్లో పారిశుద్ధ్య ఇబ్బందులు మొదలయ్యాయి. ఏటా వానాకాలంలో గ్రామాలు, పట్టణాల్లో అపరిశుభ్ర వాతావరణం కారణంగా దోమలు విజృంభిస్తున్నాయి. పల్లెజనం, ముఖ్యంగా ఆదివాసీ గ్రామాల్లోని ప్రజానీకం మలేరియా, డెంగీ వంటి వ్యాధులతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో దోమకాటు నుంచి ప్రజలను రక్షించేందుకు మలేరియా ప్రభావిత గ్రామాల్లో ప్రతి మూడేళ్లకోసారి దోమ తెరలు పంపిణీ చేయాలి. నిజానికి గతేడాదే వీటిని అందించాలి. ఈ ఏడాదైనా పంపిణీ చేస్తారా? లేదా? అనే విషయంపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారుల వద్ద స్పష్టమైన సమాచారం లేదు.

మూడేళ్లకోసారి..

ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రిలో ఏటా మలేరియా ప్రభావిత గ్రామాల సంఖ్య తగ్గుతుండటం శుభపరిణామమే. 2021లో జిల్లాలో 293 గ్రామాలను మలేరియా ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించగా, 2022లో ఆ సంఖ్య 278కు, 2023 నాటికి 240కు తగ్గిపోయింది. ఈ ఏడాది మరింత తగ్గే అవకాశం ఉంది. కేంద్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 2020లో 1.60 లక్షల దోమతెరలు మంజూరయ్యాయి. రెండేళ్ల వ్యవధిలో 1.50 లక్షల దోమ తెరలు పంపిణీ చేశారు. బఫర్ కింద నిల్వ ఉంచిన 10వేల దోమ తెరలను వరదల సమయంలో వినియోగించారు. కేంద్ర ఆరోగ్య శాఖ సరఫరా చేసే దోమ తెరలకు రసాయన పూత ఉంటుంది. మూడేళ్లపాటు ఈ పూత వల్ల దోమలు తెర దరి చేరే అవకాశం ఉండదు. ఆ తర్వాత మళ్లీ కొత్తవి అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం మేనెల పూర్తి కావొస్తుంది. మరికొద్దిరోజుల్లో రుతుపవనాలు ప్రవేశించనున్నాయి. జూన్ చివరి నాటికి వానలు అధికమవుతాయి. ఈలోగా దోమ తెరలు పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. దోమ తెరలు కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి రావాల్సి ఉంది. ప్రతి మూడేళ్లకోసారి అందించాల్సి ఉంటుంది. ఈ ఏడాది పంపిణీకి సంబంధించి ప్రస్తుతానికి ఎలాంటి సమాచారం లేదు. జేవీఎల్ శిరిష, డీఎంహెచ్ఓ

# ఈ దవాఖానా.. గిరిజన తెగల ప్రత్యేకం

కొత్తగూడెం : అదో మారుమూల గిరిజన గూడెం. పరిస్థితి విషమంగా ఉన్న ఓ గర్భిణిని జెట్టీలో మోసుకెళ్లే కథనం ఓ యువ వైద్యుణ్ని చలింపజేసింది. అప్పట్నుంచి ఆయన మదిలో ఒకటే ప్రశ్న మెదిలేది. 'అడవి బిడ్డలకు ఏమైనా చేయగలనా..?' అని! ఆ ఆలోచనల నుంచి పురుడుపోసుకున్నదే 'ఐ–డూ(ఇండిజెనోస్ డెవలెప్‌మెంట్ ఆర్గనైజేషన్). కొండకోనల్లో విసిరేసినట్టు ఉండే ఆదిమజాతుల సమూహాలకు ఉచిత వైద్యం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. డా.ఆర్.నరేందర్.

నరేందర్ బీహెచ్ఎంఎస్ కోర్సును 2011లో హైదరాబాద్‌లో పూర్తిచేశారు. కొన్నాళ్లు అక్కడే ప్రాక్టీస్ కొనసాగించారు. స్వగ్రామం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ కాగా, విద్యాభ్యాసం దాదాపు హైదరాబాద్‌లోనే కొనసాగింది కొన్నాళ్లకు ఎంబీబీఎస్, ఎం.ఎస్.(గైనకాలజిస్ట్) డా.స్వాతితో వివాహమైంది. కొండ ప్రాంతాల్లో నాటు, పసరు వైద్యం, మూఢనమ్మకాలతో ప్రాణాల మీదకు తెచ్చుకునే ఆదివాసీల వ్యథలు ఆయన్నెంతగానో కదిలించేవి. ఈ క్రమంలో వారికేదైనా చేయాలనే ఆలోచన వైద్య విద్యాభ్యాసం నాటినుంచే ఆయనకు ఉండేది. పెళ్లయిన కొన్నాళ్లకే ఈ విషయాన్ని తన సతీమణితో పంచుకున్నారు. ఆమె సహకారంతో 2017లో మహబూబ్‌నగర్‌లోని నల్లమల, ఆదిలాబాద్‌లోని గిరిజన గూడేల సందర్శనకు తొలిసారి వెళ్లారు. కొన్నాళ్లు గిరిజనులకు వైద్య సాయమందించారు. అదే సమయంలో ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలోని కొత్తమెట్టుపల్లి అనే ఆదివాసీ గూడెం వాసుల వైద్య కష్టాలపై ఓ దినపత్రికలో వచ్చిన కథనాన్ని చూసి చలించిపోయారు. మరో ఇద్దరు స్నేహితులతో కలిసి వెంటనే ఆ ఊరికి వెళ్లారు. డెబ్బై కుటుంబాలున్న గూడెంలో స్థానికులకు తగిన వైద్య సేవలందించారు. ఇంతకంటే కష్టాలెదురొడ్డే గిరిజన జాతులెన్నో ఉన్నాయన్న స్థానికుల సమాచారంతో నరేందర్ ప్రయాణం పాల్వంచ మండలంలోని ఛత్తీస్‌గఢ్ వలస గొత్తికోయల గ్రామం రాళ్లచెలక వైపు సాగింది. ఊరి జనానికి వైద్యం అందించేలా ఓ ఆరోగ్య వాలంటీర్‌ను ఏర్పాటు చేశారు. చిన్న పెంకుటిల్లును ఆసుపత్రిగా మార్చి.. నాలుగైదేళ్ల పాటు చుట్టుపక్కల వారికి వైద్య సేవలందించారు. చివరకు నాటు వైద్యం మానుకుని గిరిజనులంతా ఆసుపత్రిని ఆశ్రయించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో స్నేహితులు, వైద్య ప్రముఖులు, వ్యాపారులు తన కలల ప్రాజెక్టు 'ఐ–డూ'ను మూడేళ్ల క్రితం ప్రారంభించారు.

మారుమూల గూడెంలో.. కార్పొరేట్ హంగులతో

లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమళ్లలో ఎకరా స్థలంలో 'ఐ–డూ (ఇండిజీనోస్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్)' ఆసుపత్రి నిర్మాణాన్ని డా.నరేందర్ 2021లో ప్రారంభించారు. మట్టి చదును, గోడల నిర్మాణాలకు 9 వేల మంది వలస గిరిజనులు వంతుల వారీగా సహకరించడం విశేషం. గతేడాది నిర్మాణాన్ని




పూర్తిచేసుకున్న అధునాతన దవాఖానాలో ఆపరేషన్ థియేటర్(స్టాండర్డ్ ఆపరేటివ్ (ప్రొటోకాల్), ల్యాబ్, ఆరు పడకల వార్డు, కాన్పుల గది, రోగి సహాయకుల కేంద్రాలున్నాయి. అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఈసీజీ, రక్త పరీక్షలు, ఔషధాలన్నీ రోగులకు ఉచితంగా అందిస్తున్నారు. ఏపీ, తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్ నుంచి రోజుకు డెబ్బై మందికి పైగా రోగులు వస్తుంటారు. డా.నరేందర్‌తో పాటు ఆమె సతీమణి, విశ్రాంత వైద్యుడు డా.సంజీవరావు, డా.కపిల్ శర్మ, డా.వినోద్, పారా మెడికల్ సిబ్బంది సహా 12మంది నిరంతర వైద్య సేవలందిస్తున్నారు. దవాఖానా ఆధ్వర్యంలో మరో సంచార వైద్యశాల సేవలందిస్తోంది. ఓ బృందం రోజూ గూడేలకు వెళ్లి శిబిరాలు నిర్వహిస్తుంది. దీని పరిధిలోని 72 గిరిజన గ్రామాల్లోనూ వాలంటీర్లు సేవలందిస్తున్నారు. వీరి ప్రోత్సాహంతో ఆసుపత్రిలో సురక్షిత కాన్పులు ఎక్కువగా జరుగుతున్నాయి. పాల్వంచ, కొత్తగూడెంకు చెందిన వైద్యులు తీరిక సమయాల్లో ఉచిత సేవలందిస్తున్నారు. కొత్తగూడెంకు చెందిన ఓ వైద్య నిపుణుడు ఆపరేషన్ కేసులకు అనస్తీషియా ఉచితంగా ఇస్తుండటం విశేషం. హైదరాబాద్ కేంద్రంగా సంస్థను నమోదు చేయగా.. సభ్యుల్లో ప్రముఖ వైద్యులు, వ్యాపారులైన డా.సురేశ్‌రెడ్డి, డా.రవీందర్, విజేందర్, మహేశ్, రాధాకృష్ణ, మల్లికార్జున్ తదితరులున్నారు. వీరు విరాళాలు సమకూర్చుతున్నారు. ఆసుపత్రిని ప్రారంభించిన 'రైట్ లైవ్లీహుడ్', 'పద్మశ్రీ', కర్ణాటకకు చెందిన డా.హనుమప్ప సుదర్శన్ సంచార వైద్యశాల నిర్వహణకు సహకారాన్ని అందిస్తున్నారు. 'గిరిజన ప్రాంత గర్భిణుల్లో కాన్పులపై చైతన్యం వచ్చింది. వారంతా ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకుంటున్నారు. రక్తహీనత కేసులు చాలా తగ్గాయి. మన్యంలో ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతానికి ఆసుపత్రి నెట్‌వర్క్ నమూనాగా ఉపయోగపడుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో సేవల విస్తరణే తదుపరి లక్ష్యం.' డా.నరేందర్

## రాజకీయం రాజుకుంది.. మిల్లర్లకు చుట్టుకుంది

హుజూర్‌నగర్ : ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ సీఎంఆర్ రాజకీయాలు గరంగరంగా మారాయి. నాయకుల మధ్య సీఎంఆర్ ఆరోపణలు, ప్రత్యారోపణలు బకాయి ఉన్న మిల్లర్ల మెడకు చుట్టుకుంటున్నాయి. మిల్లుల మీద ఇటీవల దాడి చేసి దాదాపు రూ.200 కోట్ల విలువ చేసే ధాన్యం లేని కారణంగా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమనర్సయ్యను నాటకీయ పరిణామాల మధ్య అరెస్ట్ చేశారు. నర్సయ్యను అరెస్ట్ చేయడం రైస్ మిల్లర్స్ వర్గాలలో పెద్ద చర్చనీయాంశమైంది. ముఖ్యంగా పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూర్యాపేట జిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో అందరి దృష్టి ఈ జిల్లాపై పడింది. దీంతో బకాయి దారులపై కఠిన చర్యలకు యంత్రాంగం సిద్ధమైంది.

అధికారులు, మిల్లర్ల అప్రమత్తం..

ఉమ్మడి జిల్లాలో సూర్యాపేట జిల్లాలోనే అధికంగా బకాయి ఉన్నట్లు అధికారులు అంటున్నారు. రాష్ట్రస్థాయిలోని బకాయిల జాబితాలోనూ జిల్లా చోటు చేసుకుంటుందని సమాచారం. జిల్లాలో 16 మంది బకాయిదారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారికి యాసంగి ధాన్యం కేటాయింపులు లేకుండా నిలుపుదల చేశారు. వారే బినామీ



పేర్లతో ధాన్యం కేటాయింపులు చేయించుకున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఉన్న 16 మంది బకాయిదారుల్లచి గత యాసంగి బియ్యం కూడా పెట్టాల్సిన వారు ఉన్నారు. గత యాసంగి టెండర్‌లు దక్కించుకున్న మరికొందరిలో ధాన్యం అప్పగించని వారు కూడా ఉన్నారు. వీటిపై అధికారుల హడావుడి జరుగుతోంది. మిల్లర్లు కూడా అప్రమత్తం అవుతున్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అరెస్ట్‌లు చేయకుండా సామరస్యంగా బియ్యం వసూలు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. కానీ భాజపా నాయకులు సీఎంఆర్ విషయంలో అనేక అవకతవకలు జరిగినట్లు మొదట ఆరోపించగా, తాజాగా భారాస నాయకులు సైతం ప్రభుత్వంపై విరుచుకుపడటంతో వ్యవహారం మిల్లర్ల మెడకు చుట్టుకున్నట్లు అయింది. ప్రభుత్వం తక్షణమే నిజాయతీ నిరూపించుకునేందుకు బకాయిదారులపై చర్యలు తీసుకునే పద్ధతిలో పావులు కదపడంతో మిల్లర్లలో హడావుడి ప్రారంభమైంది. కొద్దిపాటి బకాయిలు ఉన్న మిల్లర్లు తక్షణమే బకాయిలు చెల్లించేందుకు సిద్ధపడతున్నట్లు కోదాడకు చెందిన మిల్లు వ్యాపారి ఒకరుకు తెలిపారు.

## చేపా.. చేపా.. పిల్లలొస్తాయా?

పాల్వంచ : మత్స్యకారులకు ఆర్థిక తోడ్పాటు ఇవ్వడానికి గత ప్రభుత్వం ఏటా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసింది. గతేడాది కాంగ్రెస్ సర్కారు కొలువుదీరింది. చేపపిల్లల పంపిణీ పథకం కొనసాగింపుపై ఇంకా స్పష్టత లేదు. వర్షాల సీజన్‌కు ముందే టెండర్లు పిలవాల్సి ఉంటుంది. లేదంటే జలాశయాలు నిండిన తర్వాత అదనుకు పిల్లలను పంపిణీ చేయటం సాధ్యం కాదు.

ఊసేలేని టెండర్లు గతంలో చేపపిల్లల సరఫరాకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ఇప్పటికే మొదలయ్యేది. మే నెలలోనే టెండర్లు ముగిసేవి. గుత్తేదారులు సైతం సీజన్ మొదలయ్యే లోపు పిల్లలను సిద్ధం చేసుకునేవారు. ఆగస్టులో చెరువులు నిండిన వెంటనే 100 శాతం ఉచితంగా సకాలంలో చెరువుల్లో వదలడంతో ఎదుగుదల బాగుండేది. కానీ ఈ ఏడాది మే నెలాఖరు కావొస్తున్నా చేపపిల్లల పంపిణీపై మత్స్యశాఖ అధికారులు స్పష్టత ఇవ్వలేకపోవతున్నారు. సంబంధిత మంత్రిత్వ శాఖ నుంచి సైతం ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్నను వివరణ కోరగా.. 'చేప పిల్లల టెండర్ల విషయంపై ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదలైతే జిల్లాస్థాయిలో ప్రక్రియ మొదలవుతుంది. ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నాం' అని తెలిపారు.

ఆలస్యమైతే.. అంతే సంగతులు చేప పిల్లలను జల వనరుల్లో ఆలస్యంగా వదిలితే వాటి ఎదుగుదల సక్రమంగా ఉండదు. ఆగస్టు, సెప్టెంబరు రెండో వారంలోపే పెంపకా న్ని మొదలుపెట్టాలి. అప్పుడే మంచి దిగుబడి వస్తుంది. లేదంటే ఏ రకమైనా సరే.. చేప బరువు అంతంత మాత్రమే ఉంటుంది. ఒకవేళ ప్రభుత్వానికి చేపపిల్లలను పంపిణీ చేసే ఉద్దేశం ఉన్నా.. ఆలస్యం కారణంగా గుత్తేదారులు నాసిరకం చేపపిల్లల్ని మత్స్యకారులకు అంటగ ట్టే ప్రమాదం లేకపోలేదు. తద్వారా అసలు ఉద్దేశం నెరవేరదని మత్స్యకార సంఘాలు చెబుతున్నాయి. ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో టెండర్లు నిర్వహించేలా చూడాలని కోరుతున్నాయి.

## వడ్లు వచ్చింది అంతంతే

ఖమ్మం : యాసంగి సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా రైతుల నుంచి రూ.46.42 కోట్ల ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేసింది. ఈ వడ్లను ఎంపిక చేసిన రైస్ మిల్లులకు అధికారులు తరలించారు. సీజన్‌కు ముందు 236 కొనుగోలు కేంద్రాలు తెరవనున్నట్లు ప్రకటించారు. సుమారు రెండు నెలల నుంచి (ఈనెల 23 వరకు) 90 కేంద్రాల్లో మాత్రమే ధాన్యం సేకరించారు. మిగతా కేంద్రాల్లో విక్రయానికి గింజ ధాన్యం కూడా రాలేదు. రబీ సీజన్‌లో 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించగా కేవలం 90 కేంద్రాల్లో 21,182 మెట్రిక్ టన్నుల వడ్లను మాత్రమే సేకరించారు. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల్లో మాత్రమే కొంత ధాన్యాన్ని రైతులు కేంద్రాల్లో విక్రయించారు.

తగ్గిన సాగు విస్తీర్ణంతీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. చాలా ప్రాంతాల్లో సాగు నీరందక పైర్లు ఎండిపోవటంతో రైతులు నష్టపోయారు. జిల్లాలోని 17 మండలాల్లో ఆయకట్టుకు ఆధారమైన సాగర్ కాల్వల ద్వారా చుక్క నీరు విడుదల కాలేదు. ఎగువన నాగార్జున సాగర్‌లో జల లభ్యత లేనందున ఖరీఫ్, రబీ సీజన్లకు సాగునీటి సరఫరా నిలిచిపోయింది. విద్యుత్తు మోటార్లు, బావులు ఆధారంగా యాసంగిలో వరి సాగు చేసినా దిగుబడి తగ్గిపోయింది. పొరుగున ఏపీ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు, మిల్లర్లు వరి కోతల సమయంలో కల్లాల్లోనే ఎక్కువ ధరకు రైతుల నుంచి వడ్లు కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మించి వ్యాపారులు ధర చెల్లిస్తామనటంతో రైతులు వారికే ధాన్యం విక్రయించారు. అందుకే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కొనుగోళ్లు మందగించాయి.




వైకాపా పాలనలో సాగించిన అరాచకాలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఏపీ భాజపా అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి హితవు పలికారు. ప్రధానికి లేఖ రాసే ముందు ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులు జగన్‌కు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి కేంద్రం సహకరించలేదన్న మాజీ మంత్రి పేర్ని నాని, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపణలను పురందేశ్వరి తప్పుబట్టారు.




ఢాకా: రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో ఆందోళనకారులు చేపట్టిన బంద్ హింసాత్మకంగా మారింది. ఈ ఘర్షణలను అదుపు చేసేందుకు బంగ్లా ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం స్పందించింది. అక్కడున్న భారతీయులంతా సురక్షితమేనని ప్రకటించింది. "ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులు ఆ దేశ అంతర్గత వ్యవహారం. అక్కడ 15వేల మంది భారతీయులు ఉన్నారు. వారిలో 8వేల మంది విద్యార్థులే. వారంతా సురక్షితంగానే ఉన్నారు. వారికి అన్ని రకాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లను సంస్కరించాలని కోరుతూ బంగ్లాదేశ్ వ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులు వారం రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం బంద్‌కు పిలుపునిచ్చారు. అప్పటికే విద్యా సంస్థలను ప్రభుత్వం మూసివేసింది. అయినా విద్యార్థులు రోడ్లపైకి వచ్చి నిరసనలకు దిగడంతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలీసులు కొన్నిచోట్ల రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. ఆందోళనకారులు, ప్రభుత్వ అనుకూల విద్యార్థి సంఘం నేతలు ఇటుకలు, వెదురు కర్రలతో పరస్పరం దాడికి పాల్పడ్డారు. ప్రభుత్వ టీవీ ఛానల్ భాబన్ కార్యాలయంపై ఆందోళనకారులు దాడి చేశారు. దీంతో 1200 మంది సిబ్బంది లోపలే ఉండిపోయారు. బయట ఉన్న వాహనాలకు నిప్పు పెట్టారు. మరణించిన వారిలో ఎక్కువ మంది ఢాకాకు చెందినవారే ఉన్నారు. ప్రైవేటు వర్సిటీలు అధికంగా ఉన్న ఢాకా ఉత్తర ప్రాంతంలో ఘర్షణలు ఎక్కువగా జరిగాయి.



## రొట్టెల పండగకు రూ.5 కోట్ల నిధులు: సీఎం చంద్రబాబు

నెల్లూరు: జిల్లాలోని బారాషహీద్ దర్గాలో మూడోరోజు రొట్టెల పండగ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అక్కడికి వచ్చిన భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రొట్టెల పండగకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేడుకల నిర్వహణకు రూ.5 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో విశ్వాసాన్ని నింపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చంద్రబాబు తెలిపారు.




## ఏపీలో భారీ వర్షాలు..

### ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు: మంత్రి అనిత

అమరావతి: బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి అనిత అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు.



మరోవైపు మంత్రి అనిత శ్రీవారి దర్శనం కోసం శుక్రవారం తిరుమల వెళ్లారు. అలిపిరి కాలినడక మార్గంలో కొండపైకి బయల్దేరారు.

## పరిష్కరించలేని సమస్యగా నిరుద్యోగం

ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత పటిష్ఠంగా ఉంది అని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించే విషయాల్లో ఒకటి ఆ దేశంలో నిరుద్యోగం ఎంత తక్కువ ఉంది అన్న అంశం. ప్రజలకు చేతి నిండా ఎంత పని దొరికితే వస్తు సేవలకు గిరాకీ పెరిగి ఖజానాకు అన్ని డబ్బులు వస్తాయి. ఐతే భారతదేశంలో మాత్రం నిరుద్యోగం భయపెడుతోంది. నిరుద్యోగ రేటు ఏకంగా 8నెలల గరిష్ఠానికి చేరింది. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పడుతున్న అవస్థలకు అద్దం పడుతూ దేశంలో అనేక ఘటనలు జరుగుతున్నాయి. 2వేల ఉద్యోగాల కోసం 25వేల మంది, 10 ఉద్యోగాల కోసం 1800 మంది వచ్చి తొక్కిసలాట సంఘటలు జరుగుతున్నాయి. భారత్ లో ఎందుకీ పరిస్థితి? నిరుద్యోగం ఎందుకు పరిష్కరించలేని సమస్యగా మిగిలిపోతోంది. ఏం చేస్తే దీనికి విరుగుడు లభిస్తుంది.

## వైఎస్ జగన్ భద్రతపై ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భద్రతపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. వినుకొండ పర్యటన నేపథ్యంలో అర్ధరాత్రి నుంచే జగన్ భద్రత తగ్గించారని.. క్యాంపు ఆఫీస్ వద్ద భద్రతా సిబ్బందిని సైతం ప్రభుత్వం తొలగించిందని లేనిపోని ఆరోపణలు చేశారు నేతలు. అంతేకాదు.. ఆఖరికి వైఎస్ జగన్‌కు పాత బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇచ్చినట్లు, రిపేర్‌లో ఉన్న వాహనం ఇవ్వడంతో ప్రయాణానికి ఇబ్బందులు తలెత్తాయని.. వినుకొండ వెళ్తుండగా పలుమార్లు మొరాయించిందని అటు సోషల్ మీడియాలో సైతం వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హడావుడి చేశారు. ఈ ఆరోపణలు, విమర్శలన్నింటిపైనా ప్రభుత్వం ఓ ప్రకటన రూపంలో స్పందించింది. కండిషన్‌లో లేని వాహనాలు ఇచ్చారనే మాజీ సీఎం వైఎస్ జగన్, వైసీపీ పార్టీ నేతల ప్రచారాన్ని ఏపీ ప్రభుత్వం తీవ్రంగా తప్పుబట్టింది. భద్రత తగ్గించారనే ప్రచారాన్ని కూడా ప్రభుత్వం ఖండించింది. జగన్‌కు ప్రస్తుతం జడ్ ప్లస్ సెక్యూరిటీకి ఇచ్చే భద్రత ఉందని పోలీసు శాఖ నిర్ధారించినది.

వాహనం ఫిట్‌నెస్‌పై వైసీపీ చేస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం వాస్తవాల్లేవని.. ఆరోపణలను ప్రభుత్వం కొట్టిపారేసింది. జగన్‌కు కేటాయించి వాహనం పూర్తి ఫిట్‌నెస్‌తో ఉందని కండిషన్ చూసిన తరువాతనే వీఐపీకి కేటాయించామని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. **తగదు జగన్!** వైఎస్ జగన్‌కు సౌకర్యంగా లేదని కారు దిగారని.. దానికి వాహనం ఫిట్‌గా లేదని ప్రచారం చేయడం తగదని అధికారులు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. జగన్ కారు దిగిన తరువాత అదే కాన్వాయ్‌లో ఆ వాహనం వెళ్లిందని, ఎటువంటి ఇబ్బంది లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఇక జగన్ వెంట వచ్చిన వాహనాలు నిలిపివేశారనే ప్రచారాన్ని కూడా అధికారులు కొట్టేశారు. ర్యాలీలకు, సభలకు అనుమతి లేదని.. జగన్ వెళ్లే పరామర్శ కార్యక్రమానికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు ప్రకటించారు. కాగా.. వినుకొండ వెళ్తున్న జగన్ కాన్వాయ్‌లోని ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేల వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకుని పోలీసులు ఆపేసినట్లు వైసీపీ నేతలు విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. అయితే.. ఎల్లో బుక్ ప్రకారమే ప్రస్తుతం జగన్‌కు భద్రత ఇచ్చామని ఏపీ ప్రభుత్వం క్లియర్ కట్‌గా ఓ ప్రకటన రూపంలో క్లారిటీ ఇచ్చేసింది.



## విశాఖలో ఎడతెరిపిలేని వర్షాలు.. వాహనదారుల అవస్థలు

విశాఖపట్నం: అల్పపీడనం ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు, రామకృష్ణా థియేటర్ రోడ్డు, వెలమ వీధి, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. జ్ఞానాపురం పాతవంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. విశాఖ ఆర్‌అండ్‌బీ కార్యాలయం నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తోంది. కార్యాలయాలు, పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు నీటిలో వాహనాలు నడుపుతూ అవస్థలు పడ్డారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు.



## పిచ్చిపిచ్చిగా వాగితే నాలుక కోస్తాం.. కొడాలి నానికి బుద్దా స్ట్రాంగ్ వార్నింగ్



విజయవాడ: ఏపీ సీఎం చంద్రబాబు పుంగనూరు వస్తే ఆయనపై దాడులు చేయించారని.. దమ్ము, ధైర్యంతో ఎదుర్కొన్న వ్యక్తి అని టీడీపీ నేత బుద్దా వెంకన్న పేర్కొన్నారు. ప్రజల కోసం పని చేసే మా నాయకుడికి భయం లేదన్నారు. దోచుకున్న మీకు భయం కాబట్టే పారిపోతున్నారన్నారు. నిన్న మిమ్మలను అడగడానికి వస్తే మిథున్ రెడ్డి రాళ్ల దాడి చేయించాడన్నారు. మీకు డబ్బు మీద అంత వ్యామోహం ఎందుకని మాజీ సీఎం జగన్‌ను బుద్దా వెంకన్న ప్రశ్నించారు. పెద్దిరెడ్డి కుటుంబానికి దోచుకోమని మైనింగ్ అప్పగించాడన్నారు. దొంగ చేతికి తాళ్లం ఇచ్చారు కాబట్టే ప్రజల సంపద దోచేశారన్నారు. పెద్దిరెడ్డి వేల కోట్లు అక్రమంగా కూడేశాడని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. అధికారం, ధన ప్రభావంతో విర్రవీగారన్నారు. మీ అరాచకాలు చూడలేకే ప్రజలు తిరగ పడుతున్నారన్నారు. డబ్బు మదంతో అబ్బా కొడుకులు దాడులు చేయిస్తున్నారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను ఓడించడానికి డబ్బులు వెదజల్లారన్నారు. అయినా ప్రజలు అబ్బా కొడుకుల కుట్రను తిప్పి కొట్టారని పేర్కొన్నారు. నిన్న మిథున్ రెడ్డి చేసిన నిర్వాకం ప్రజలు చూశారని.. వైసీపీ కార్యకర్తలే ఆయనకు అండగా నిలవలేదన్నారు. అబ్బా కొడుకుల అవినీతితో ఆ పార్టీ వాళ్లే ఆశ్చర్యపోయారన్నారు. మీ నియోజకవర్గంలో ప్రజలే మిమ్మల్ని ఛీ కొడుతున్నారన్నారు. వెయ్యి తరాలు తిన్నా... తరగని సంపదను పెద్దిరెడ్డి దోచుకున్నారని బుద్దా వెంకన్న అన్నారు. నిన్న పుంగనూరు ప్రజలు మిథున్ రెడ్డిని ఛీ కొట్టారన్నారు. మైనింగ్ గనులను ప్రజల కు అప్పగించాలన్నారు. చంద్రబాబు దాడి చేయించారని చెప్పడం సిగ్గు చేటని బుద్దా వెంకన్న అన్నారు. నిజంగా మేము తలచుకుంటే మీరు ఇలా తిరుగుతారా? అని ప్రశ్నించారు. మా నాయకుడు సంయమనంతో ఉండాలని చెప్పారు కాబట్టి సైలెంట్‌గా ఉన్నామన్నారు. లోకేష్ రెడ్ బుక్ పేరు చెబితేనే భయ పడుతున్నారన్నారు. ఆ బుక్‌లో పేర్లు ప్రకటిస్తే.. ఇక మీ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పుడు అయినా పెద్దిరెడ్డి బుద్ధి తెచ్చుకోవాలన్నారు. కొడాలి నాని ఒక వెధవ అని.. వాడు లాక్కున్న థియేటర్ అసలు యజమానులకు అప్పగించారన్నారు. ఇది రావణ కాష్టం ఎలా అవుతుందో నాని చెప్పాలన్నారు. ఇది రామరాజ్యమని... మీరు నడిపింది రావణ కాష్టమని.. మీరు పిచ్చి పిచ్చిగా వాగితే నాలుక కోస్తామని పేర్కొన్నారు. ప్రజలు కొట్టిన దెబ్బకు వైసీపీ నాయకులకు మతి భ్రమించిందని బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

## మద్యం అక్రమాలపై సీఐడీ దర్యాప్తు .. వాసుదేవరెడ్డి పాత్రపై సంచల విషయాలు




అమరావతి: గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై ఏపీ సీఐడీ కూపీ లాగుతోంది. అక్రమాలు జరిగిన తీరుపై అధికారుల నుంచి వివరాలు సేకరిస్తోంది. విచారణలో భాగంగా మద్యం అక్రమాల్లో అప్పట్లో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా పని చేసిన వాసుదేవ రెడ్డి పాత్రపై సంచలన వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా జగన్ ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కమిషనర్ లకు ఫైళ్లు పంపకుండా నిర్ణయాలు తీసుకునేలా అధికారాలు ఇచ్చింది. ఉన్నతాధికారులను బదిలీ చేయించగలనంటూ వాసుదేవరెడ్డి బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. మద్యం కొనుగోళ్లలోనూ భారీగా అవకతవకలకు ఆయన తెరలేపారు. ఒకే రకమైన బ్రాండ్ మద్యాన్ని తెలంగాణ కంటే అధిక ధరకు కొనుగోలు చేసినట్టు విచారణలో సీఐడీ గుర్తించింది. వాసుదేవ రెడ్డి చేసిన అక్రమాలు అంచనాకు అందడం లేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. బినామీ పేర్లతో కొన్ని డిస్టిలరీ వ్యాపారాల్లోకి ఆయన చొరబడినట్లు సీఐడీ చెబుతోంది. తక్కువ రేటు బ్రాండ్‌లను జగన్ ప్రభుత్వం గణనీయంగా తగ్గించేసింది. 2014-2019 మధ్యలో తక్కువ రేటు ఉన్న మద్యం బ్రాండ్‌లు 32 అందుబాటులో ఉంటే.. వాటిని వైకాపా ప్రభుత్వం రెండుకి కుదించింది. వాటినే అధిక ధరలకు విక్రయించి జగన్ ప్రభుత్వం సొమ్ము చేసుకుందని సీఐడీ అధికారులు ఆరోపించారు. కొన్ని ప్రీమియం బ్రాండ్‌ల తరహాలోనే పేర్లు పెట్టి.. మద్యం ఉత్పత్తి, విక్రయాలు చేసినట్లు గుర్తించారు. జే బ్రాండ్ మద్యాన్నీ అధిక ధరలకు అమ్మి జగన్ ప్రభుత్వం సొమ్ము చేసుకునట్లు నిర్ధరించారు. సబ్ లీజుల పేరుతో 11 డిస్టిలరీలను జగన్ అనుచరులు హస్తగతం చేసుకున్నట్లు విచారణలో సీఐడీ గుర్తించింది. జే గ్యాంగ్ హస్తగతం చేసుకున్న డిస్టిలరీల నుంచే 65 శాతం మేర వాసుదేవరెడ్డి మద్యం కొనుగోళ్లు చేశారు. 2014-19 మధ్య కాలంలో ఉన్న టాప్ 5 బ్రాండ్ల మద్యాన్ని 2019 తర్వాత కొనడం ఆపివేశారు. అప్పుల చెల్లింపుల కోసం మద్యం ఆదాయాన్ని, ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు రూ.14,276 కోట్లు మళ్లించినట్టు గుర్తించారు.

## వైసీపీ నేత ద్వారంపూడి రొయ్యల ఫ్యాక్టరీలపై బిగుస్తున్న ఉచ్చు..

కాకినాడ: వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి రొయ్యల ఫ్యాక్టరీలపై రోజురోజుకూ ఉచ్చు బిగుస్తోంది. దీని నుంచి భారీగా విష వ్యర్థ జలాల కాలుష్యాలు వెదజల్లుతోంది. ఈ కాలుష్యంపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు (%జదీ%) సీరియస్ అయ్యింది. గురజనాపల్లి, లంపకలోవ ఫ్యాక్టరీలను రెండు మూడు రోజుల్లో సీజ్ చేసే అవకాశం ఉంది. గతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో రొయ్యల ఫ్యాక్టరీల్లో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. లంపకలోవ ఫ్యాక్టరీ నుంచి భారీగా కాలుష్య వ్యర్థ జలాలు వెదజల్లుతున్నట్లు గుర్తించారు. శుద్ధి చేయకుండానే నేరుగా పంట పొలాల్లోకి రెట్టింపు సామర్థ్యంతో గుర జనాపల్లి ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నారు. కాకినాడ జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి రొయ్యల ఫ్యాక్టరీల నుంచి వెలువడుతున్న వ్యర్థజలాల కాలుష్యంపై పీసీబీ చర్యలకు రంగం సిద్ధం చేస్తోంది. ఇటీవల రొయ్యల ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న వ్యర్థాలపై పీసీబీ షో కాజ్ నోటీస్ జారీ చేసింది. ఆ నోటీసులకు తాజాగా కంపెనీ చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చింది. తమ వద్ద అసలు కాలుష్యమే లేదంటూ బుకాయించింది. దీంతో చర్యలకు పీసీబీ సిద్ధమవుతోంది. కళ్ల ముందే కాలుష్యం కనిపిస్తున్నా.. ఆయా ఫ్యాక్టరీలు అదేమీ లేదని బుకాయించాయి. దీంతో నిబంధనలను ఉల్లంఘించి నడుపుతున్న ఫ్యాక్టరీలను సీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ రొయ్యల ఫ్యాక్టరీల అరాచకాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు స్థానికుల నుంచి అనేక ఫిర్యాదులు అందాయి. ఈ నెల 2న కాకినాడ కలెక్టరేట్‌లో ఆయన జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. ఆ ఫ్యాక్టరీల్లో కాలుష్యం భారీగా ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని వారిపై మండిపడ్డారు. ద్వారంపూడికి చెందిన వీరభద్రా ఆక్వా ఎక్స్‌పోర్ట్ కంపెనీపై తనకు ఇప్పటికే చాలా ఫిర్యాదులు వచ్చాయని, కంపెనీ ఆక్వా వ్యర్థ జలాలను పక్కనే పంట డ్రెయిన్లలో కలిపేస్తున్నా ఎందుకు తనిఖీలు చేయలేదని నిలదీశారు. 24 గంటల్లో నివేదిక ఇవ్వాలని పీసీబీ ఈఈ సందీప్‌రెడ్డిని ఆదేశించారు.

## ఆ బిడ్డకి తండ్రి విజయసాయి రెడ్డే.. డీఎన్ఏ టెస్ట్‌కి అనుమతి కోరాం..

విజయవాడ: వైసీపీ కీలక నేత విజయసాయి రెడ్డే తన బిడ్డకు తండ్రి అని తన భార్య శాంతియే తనకు చెప్పిందని మదన్ మోహన్ మరోసారి పేర్కొన్నారు. లీగల్‌గా ఆ బిడ్డకి తన పేరు తండ్రిగా ఉందన్నారు. విశాఖ ఆస్పత్రిలో చూస్తే పోతిరెడ్డి, సుభాష్ రెడ్డి పేరు చూసి షాక్ అయ్యానన్నారు. ఆయనకి ఫోన్ చేసి వివరాలు అడిగానని మదన్ తెలిపారు. విజయసాయి రెడ్డి అతనికి నామినేట్ పదవి ఇప్పించారని తెలిపారు. ఆ బిడ్డకి తనకూ ఎలాంటి సంబంధమూ లేదని సుభాష్ అంటున్నాడన్నారు. శాంతి మాత్రం సుభాష్ రెడ్డి ఆ బిడ్డకి తండ్రి అని చెబుతోందన్నారు. రేపు ఆ బిడ్డకు తండ్రి ఎవరో తేలాలి కదా అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తండ్రి ఎవరో తెలియని బిడ్డ అంటే అతని పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డీఎన్ఏ టెస్ట్ ద్వారా ఈ సమస్య కి పరిష్కారం లభిస్తుందన్నారు. తనకు ఇద్దరు ఆడ పిల్లలని.. తన భార్య మీద అన్యాయంగా అభాండాలు ఎందుకు వేస్తానని మదన్ మోహన్ ప్రశ్నించారు. తనతో బలవంతంగా సంతకం పెట్టించిన ఫేక్ డాక్యుమెంట్ వాళ్లు చూపిస్తున్నారని తెలిపారు. తనకు ఇటీవల తన భార్య శాంతి గురించి చాలా విషయాలు తెలిశాయని మదన్



మోహన్ పేర్కొన్నారు. ఈ ఆటలో తాను, శాంతి నలిగి పోతున్నామన్నారు. సుభాష్ రెడ్డి అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లాడో చెప్పాలన్నారు. విజయసాయి రెడ్డి బెదిరింపులు కారణమా? అని ప్రశ్నించారు. ఆ బిడ్డకి తండ్రి విజయసాయి రెడ్డి అని శాంతినే చెప్పిందని.. భవిష్యత్తు లో సమస్య రాకుండా డీఎన్ఏ టెస్ట్‌కి కోర్టు ద్వారా అనుమతి కోరతామని మదన్ మోహన్ వెల్లడించారు.

# సిల్వర్ ఫ్రాకులో శ్రీయ గుండె గుభేల్

సిల్వర్ బ్లౌజులో గుండె గుభేల్మనిపిస్తోంది. వరుసగా డిజైనర్ గౌనుల్లో ఈ సీనియర్ నటి అందచందాలు హృదయాలను గెలుచుకుంటున్నాయి. ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే! అనే రేంజులో కనిపిస్తోంది ఈ బ్యూటీ. అయితే సదరు బ్యూటీ వయసు ఎంతో తెలిస్తే షాక్ తినకుండా ఉండలేరు. ఇంతకీ ఈ బ్యూటీ వయసు ఎంత? అంటే.. అక్షరాలా నలభై ఒకటి. ఇంత లేట్ వయసులోను శ్రీయ తనదైన అందం రూపలావణ్యంతో మతులు చెడగొడుతోంది. ఈ వేషధారణ చూడగానే అభిమానులు రెచ్చిపోతున్నారు. 41 వయసులో ఉన్నా ఇంకా శ్రీయలో టీనేజీ వైబ్స్ మిస్ కావడం లేదని కితాబిచ్చేస్తున్నారు. అందమైన చిరునవ్వు.. చేప కళ్లతో గుండెల్ని గిల్లేస్తోందని కూడా అభిమానులు పొగిడేస్తున్నారు. తాజా ఫోటోషూట్ లో రకరకాల డిజైనర్ గౌనుల్లో శ్రీయ ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. 2001లో సినీ అరంగేట్రం చేసినప్పటి నుండి సౌత్ - నార్త్ రెండు పరిశ్రమల్లోను సుపరిచితురాలిగా మారిన శ్రీయ విదేశీ క్రీడాకారుడు ఆండ్రీ కోశ్చీవ్‌ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లయి బిడ్డకు జన్మనిచ్చినప్పటికీ ఈ రోజు కూడా తనపై ప్రశ్నార్థకమైన చూపుల తాకిడిని అనుభవిస్తున్నట్లు జాతీయ మీడియా ఇంటర్వ్యూలో వెల్లడించింది. పరిశ్రమలోని మహిళా నటీనటులను పనికిమాలిన వ్యక్తులుగా భావిస్తారా? అనే ప్రశ్నకు శ్రీయ సమాధానం ఇచ్చింది. అన్ని సమయాల్లో ఇలానే జరుగుతుందని శ్రీయ చెప్పింది. నాకు ఇలానే అనిపిస్తుంది. అందుకే నేను నా పాత స్నేహితులను



ఇష్టపడుతాను.. తిరిగి వారితోనే నాణ్యమైన సమయాన్ని గడుపుతాను.. అని తెలిపింది. శ్రీయా శరణ్ ప్రస్తుతం తన తదుపరి సిరీస్ షోటైమ్ విడుదల కోసం ఎదురుచూస్తోంది. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసుకున్న కథాంశం సినీపరిశ్రమ నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించేదే. ఇక్కడ అబద్ధాలు, మోసం, అధికారం, స్టార్‌డమ్ సహా చిత్ర పరిశ్రమలో తెరవెనుక వ్యవహారాలపై తెరకెక్కిన వెబ్ సిరీస్ ఇది అని శ్రీయ తెలిపింది. తాను డేటింగ్ వ్యవహారాల గురించి నిజం ఎప్పుడూ చెప్పలేదని శ్రీయ అంది. నేను చాలా అబద్ధాలు చెప్పాను. నేను ఎవరితోనైనా డేటింగ్ చేస్తుంటే మీడియాతో %-%అతడు కేవలం స్నేహితుడు మాత్రమేఅని చెప్పాను. నేను డేటింగ్ చేస్తున్న ఎవరినీ ఎప్పుడూ అంగీకరించలేదు. నేనెప్పుడూ చూడను అని తెలిసినా కూడా సినిమా నాకు నచ్చిందని కూడా చెప్పిన సందర్భాలున్నాయి..అని తెలిపింది. ఇలాంటి అబద్ధాలు చాలా భయంకరమైనవి అని కూడా అంది. ఎప్పుడైనా నేను నాకు నచ్చింది చేస్తాను.. పరిశ్రమ ఎలా గ్రహిస్తుంది..? ఇతరులు మమ్మల్ని ఎలా చూస్తారు? అనేది వారి సమస్య.. మనది కాదు! అని కూడా శ్రీయ వ్యాఖ్యానించింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో షో టైమ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. మిహిర్ దేశాయ్ - సుమిత్ రాయ్ సంయుక్తగా దీనిని రూపొందించారు. మిహిర్ - అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ సమర్పించారు. ఇమ్రాన్ హష్మీ, రాజీవ్ ఖండేల్వాల్, మౌని రాయ్, నసీరుద్దీన్ షా, మహిమా మక్వానా కూడా కీలక పాత్రల్లో నటించారు. ఇది మార్చి 8న ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది.

# ఫ్యామిలీ స్టార్ ఎఫెక్ట్.. దెయ్యం తో దోస్తీ!

బాలీవుడ్ లో సుదీర్ఘ కాలంగా సినిమాలు చేస్తూ, బుల్లి తెరపై సందడి చేస్తున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. ఇంత కాలంగా పెద్దగా గుర్తింపు దక్కించుకోలేక పోయిన మృణాల్ ఠాకూర్ కి తెలుగు లో చేసిన సీతారామం సినిమా మంచి విజయాన్ని తెచ్చి పెట్టింది. ఆ వెంటనే చేసిన హాయ్ నాన్న సినిమా కూడా విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా మృణాల్ ఠాకూర్ కి మంచి పేరు తెచ్చి పెట్టింది. రెండు బ్యాక్ టు బ్యాక్ విజయాలతో మృణాల్ టాలీవుడ్ లో టాప్ స్టార్ హీరోయిన్ అన్నట్లుగా పేరు పడింది. అంతే కాకుండా



పారితోషికం కూడా భారీగా పెంచింది. టాప్ గేర్ లో దూసుకు పోతున్న ముద్దుగుమ్మ మృణాల్ కి సడెన్ బ్రేక్ అన్నట్లుగా ఫ్యామిలీ స్టార్ దెబ్బ తీసింది. ఆ సినిమా కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకుని ఉంటే టాలీవుడ్ లోనే మరో నాలుగు అయిదు సినిమాలకు మృణాల్ కమిట్ అయ్యి ఉండేది. టాలీవుడ్ లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాకపోవడంతో కోలీవుడ్ వైపు ఈ అమ్మడు చూస్తుంది. తాజాగా ఈ అమ్మడిని రాఘవ లారెన్స్ సంప్రదించాడనే వార్తలు వస్తున్నాయి. ఇటీవలే ఆయన కాంచన 4 సినిమా ను ప్రకటించాడు. ఆ సినిమాలో హీరోయిన్ గా మృణాల్ ను ఎంపిక చేశారనే టాక్ వినిపిస్తుంది. పారితోషికం గత సినిమాలతో పోల్చితే కాస్త తగ్గిందని కూడా వార్తలు వస్తున్నాయి. మొత్తానికి ఫ్యామిలీ స్టార్ ఎఫెక్ట్ మృణాల్ కెరీర్ కి బాగానే దెబ్బ తీసిందా అంటే ఔను అనే సమాధానం వినిపిస్తుంది. ఫ్యామిలీ స్టార్ మూవీ హిట్ అయ్యి ఉంటే ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి కాంబో లో మృణాల్ ను తీసుకునే అవకాశం ఉండేదని టాక్.




# దేవర - పుష్ప 2: అక్కడ బెస్ట్ డీల్స్!





టాలీవుడ్ లో స్టార్ హీరోల నుంచి మేగ్జిమమ్ పాన్ ఇండియా సినిమాలే వస్తున్నాయి. అందరూ యూనివర్సల్ కథల పైనే ఫోకస్ చేశారు. వీటి ద్వారా తమ మార్కెట్ ని మరింత విస్తృతం చేసుకుంటున్నారు. కంటెంట్ బాగుంటే ఆటోమేటిక్ గా ఆదరణ లభిస్తుంది. దాంతో మార్కెట్ కూడా పెరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని యూనివర్సల్ గా అందరికి చేరువ అయ్యే మాస్ కథలకి స్టార్స్ పెద్దపీట వేస్తున్నారు. ఒకప్పుడు రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేసిన మన హీరోలు ఇప్పుడు మొత్తం సీరియస్ కథలనే ట్రై చేస్తున్నారు. మన స్టార్ హీరోలకి కర్ణాటకలో మంచి ఆదరణ ఉంది. ఈ కారణంగా అక్కడి డిస్ట్రిబ్యూటర్స్ తెలుగు సినిమాల కర్ణాటక రైట్స్ ని సాలిడ్ ధరకి కోనేసేవారు.

ఇప్పుడు అన్ని భాషలకి సంబందించిన రైట్స్ కావడం ఇంకా ఎక్కువ ధరకి కర్ణాటక రైట్స్ అమ్ముడవుతున్నాయి. నెక్ట్ టాలీవుడ్ లో ఇద్దరు స్టార్ హీరోల నుంచి రాబోయే పాన్ ఇండియా సినిమాల కర్ణాటక రైట్స్ చూసుకుంటే టాప్ లో పుష్ప ది రూల్ మూవీ ఉంది. ఈ సినిమా అన్ని భాషలకి సంబందించిన కర్ణాటక రైట్స్ 32 కోట్లకి అమ్ముడయ్యాయి. ఐకాన్ స్టార్ కెరియర్ లోనే ఇది హైయెస్ట్ డీల్. కర్ణాటకలో ఆంధ్రా సరిహద్దులో తెలుగు ప్రజలు ఎక్కువగా ఉంటారు. అక్కడ తెలుగు వెర్షన్ రిలీజ్ చేస్తారు. అలాగే తమిళనాడు బోర్డర్ లో తమిళ్ ఆడియన్స్ ని దృష్టిలో ఉంచుకొని ఆ వెర్షన్ రిలీజ్ చేయనున్నారు. బెంగుళూరు, హిందీ జనాలు కూడా విపరీతంగా ఉంటారు. మిగిలిన స్టేట్ మొత్తం కన్నడ, కేరళ బోర్డర్ లో మలయాళీ వెర్షన్స్ రిలీజ్ అవుతాయంట.నెక్ట్ ఎన్టీఆర్ సినిమాలకి కర్ణాటకలో మంచి ఆదరణ ఉంటుంది. అందుకే దేవర పార్ట్ 1, దేవర స్ట్రోమ్ సినిమాలకి సంబందించిన రైట్స్ డీల్ 25 కోట్లకి సెట్ అయ్యిందంట. మొదటి నుంచి దేవరకు అక్కడ మంచి డిమాండ్ ఉంది. కన్నడ ఆడియెన్స్ అక్కడ ఎన్టీఆర్ ను లోకల్ హీరోగానే ప్రేమిస్తారు. అందుకే దేవర హక్కుల కోసం డిస్ట్రిబ్యూటర్స్ ఎక్కువగా ఆసక్తి చూపించారు. ఇక దేవర పార్ట్ 1 సెప్టెంబర్ 27న రిలీజ్ అవుతోంది. ఇక పుష్ప ది రూల్ మూవీ డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకి వస్తుంది. పుష్ప మూవీ కన్నడనాట మంచి సక్సెస్ అందుకుంది. ఈ కారణంగానే భారీ ధరకి పుష్ప ది రూల్ రైట్స్ ని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

# తెలుగు హీరోలు నకిలీలు అనేశాడు!



అవును..! దక్షిణాది హీరోలు నకిలీ.. ఆ విషయంలో బాలీవుడ్ హీరోలే ఉత్తమం! అని వ్యాఖ్యానించాడు ప్రముఖ బాలీవుడ్ స్టిల్ ఫోటోగ్రాఫర్ విరేందర్ చావ్లా. నిరంతరం బాలీవుడ్ సహా ఇతర సినీపరిశ్రమలకు చెందిన ఫోటోషూట్లతో బిజీగా ఉండే విరేందర్ వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. అతడు దక్షిణాది స్టార్లు మహేష్, ఎన్టీఆర్, దేవరకొండలను నకిలీ అని కామెంట్ చేసాడు. అసలింతకీ ఏ విషయంలో మన స్టార్లు నకిలీ? అంటే వివరాల్లోకి వెళ్లాలి. పాపులర్ బాలీవుడ్ స్టిల్ ఫోటోగ్రాఫర్ వరీందర్ చావ్లా ఇటీవల షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, రణబీర్ కపూర్ సహా పలువరు స్టార్ల గురించిన రహస్యాలను వెల్లడిస్తూ తెరపై లేదా తెర వెలుపల వారి ప్రవర్తన ఎలా ఉంటుందో తెలిపాడు. సౌత్ ఇండియన్ సూపర్‌స్టార్స్‌పై కూడా ఘాటైన వ్యాఖ్యలు చేసాడు. నిజానికి బాలీవుడ్ తారలు కనీసం ఫేక్ కాదు..వారు వినయంగా నటించరని ఆయన పేర్కొన్నారు. సౌత్ సూపర్‌స్టార్లు వినయం నటిస్తారని అన్నాడు. దక్షిణాది నటులు నకిలీ వినయం ప్రదర్శిస్తారనేది చావ్లా అభిప్రాయం. ఇటీవల ఎన్టీఆర్ తన వీడియో షూట్ చేస్తున్నప్పుడు మా టీమ్‌పై మండిపడ్డారు... వారు వినయంగా నటిస్తున్నారని నేను భావిస్తున్నాను అని అభిప్రాయపడ్డారు. అడివి శేష్ మేజర్ కార్యక్రమానికి హాజరైన మహేష్ బాబు "మాకు బాలీవుడ్ అవసరం లేదు.. వారు నన్ను భరించలేరు" అని వ్యాఖ్యానించడాన్ని అతడు తప్పు పట్టాడు. మహేష్ వినయంపై సందేహాలు లేవనెత్తాడు ఫోటోగ్రాఫర్ విరేందర్ చావ్లా. ప్రచార వేదికపైకి చెప్పులతో రావడం వినయం కాదని విజయ్ దేవరకొండపైనా విరేందర్ కామెంట్ చేసారు. వీళ్లు బాగా నకిలీ తరహా అని అన్నాడు. వినయవిధేయతల పరంగా చూస్తే.. బాలీవుడ్ తారలు నిజాయితీపరులు. కోపం వచ్చినా దాచుకోరు. అలా ఉండటం ప్రామాణికమైనది.. అని విరేందర్ వ్యాఖ్యానించాడు. సౌత్ స్టార్స్ అయితే వినయంగా నటిస్తారని అన్నారు. మా ఫోటోగ్రాఫర్లతో బాలీవుడ్ తారలు ప్రేమ లేదా ద్వేషపూరిత సంబంధాన్ని కలిగి ఉన్నారు. చాలా మంది ఫోటోషూట్లను ఇష్టపడినా కానీ, కొందరు తమ గోప్యత ఉల్లంఘన గురించి పదే పదే ఆందోళన చెందారు. ఇటీవల రణబీర్ కపూర్ తన ఫోటోగ్రాఫర్లలో ఒకరి నుంచి ఫోన్ లాక్కున్నారని వెల్లడించాడు. వరీందర్ చావ్లా 'రష్' అనే యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడుతూ రణబీర్ తన ఫోటోగ్రాఫర్ ఫోన్‌ను లాక్కున్నాడని, అతడి బాస్‌కు తెలియజేయమని అడిగాడని కూడా తెలిపారు. రణబీర్‌ను చావ్లా సంప్రదించగా బాగా తిట్టాడు. ఆ తరువాత తెల్లవారుజామున 3 గంటలకు తిరిగి పిలిచి తన గోప్యతను గౌరవించమని కోరాడు.. అని తెలిపాడు. 10-12 సంవత్సరాల క్రితం మా ఫోటోగ్రాఫర్‌లలో ఒకరు రాత్రిపూట ఫోటో కోసం రణబీర్‌ని అనుసరిస్తున్నారు. రణబీర్ ఎక్కడికో వెళుతున్నాడు.. అతను ఎక్కడికి వెళ్తున్నాడో నాకు తెలియదు.. కానీ అతడు కారును ఆపి..ఇక్కడ ఏమి చేస్తున్నావు? ఎందుకు అనుసరిస్తున్నావు? ఎవరి కోసం పనిచేస్తున్నావు? అని అడిగాడు. రణబీర్ అతడి ఫోన్ లాక్కుని, నాతో మాట్లాడటానికి మీ యజమానికి కాల్ చేయండి అని చెప్పాడు. కాబట్టి అతను నాకు మరొక నంబర్ నుండి కాల్ చేసి 'రణ్‌బీర్ కపూర్ నా ఫోన్ తీసుకున్నాడు' అని చెప్పాడు! అని వరీందర్ చెప్పారు. నేను కాల్ చేయగానే తిట్టాడు. మళ్లీ తెల్లవారు ఝామున ఫోన్ చేసి గోప్యతను గౌరవించమని చెప్పాడు! అని విరేందర్ చావ్లా అన్నారు. గత ఏడాది నవంబర్‌లో కూడా రణబీర్ కపూర్ స్టిల్ ఫోటోగ్రాఫర్లపై కోపంగా కనిపించాడు. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక వీడియోలో కెమెరామెన్లు అతడిని పోజు ఇవ్వమని కోరినప్పుడు తన కారు వైపు నడుస్తూ వెళ్లాడు. దీపావళి వేళ అతడు సీరియస్ గా కనిపించాడు అని విరేందర్ వెల్లడించారు.

# త్రిష.. ఇంకాస్త సన్నగా..

నాలుగు పదుల వయసులో యంగ్ హీరోయిన్లకు గట్టి పోటీనిస్తూ దూసుకుపోతోంది సీనియర్ బ్యూటీ త్రిష. వయసు అనే పదం.. పక్కన పెట్టేసి తన అందం చందాలతో రెండు దశాబ్దాలకు పైగా సినీ ప్రియులను అలరిస్తోంది. ఇప్పటికే అదే ఫామ్ ను కొనసాగిస్తోంది. మధ్యలో కొన్నాళ్లపాటు ఆమె కెరీర్ కాస్త నత్త నడకన నడిచినా.. ఇప్పుడు మళ్లీ సూపర్ ఫామ్ లోకి వచ్చేసింది. వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది. మణిరత్నం తెరకెక్కించిన పొన్నియన్ సెల్వన్ సిరీస్ చిత్రాలతోపాటు స్టార్ హీరో విజయ్ దళపతి లియో మూవీ తర్వాత త్రిషకు వరుస ఆఫర్లు దక్కుతున్నాయి. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర మూవీలో యాక్ట్ చేస్తోంది. తమిళ స్టార్ హీరో అజిత్ విడా ముయరాచి సినిమాలో నటిస్తోంది. కమల్ హాసన్ - మణిరత్నం కాంబోలో వస్తున్న యాక్షన్ డ్రామా థగ్ లైఫ్ లో కూడా త్రిష భాగమైంది. విజయ్ గోట్



మూవీలో క్యామియో రోల్ చేస్తోంది. అలా అటు తమిళంలో.. ఇటు తెలుగులో అనేక సినిమాల్లో నటిస్తోంది త్రిష. వరుస షూటింగ్స్ లో పాల్గొంటూ బిజీ బిజీగా గడుపుతోంది. విదేశాల్లో షూటింగ్స్ జరుగుతుంటే అక్కడికి వెళ్లి.. మళ్లీ ఇండియా వస్తోంది. అయితే తాజాగా త్రిష.. సోషల్ మీడియాలో అదిరిపోయే పిక్ ను షేర్ చేసింది. మిర్రర్ సెల్ఫీని ఎక్స్ లో పోస్ట్ చేసింది. ఆ ఫోటోకు ఉకియో అని క్యాప్షన్ ఇచ్చింది. దీంతో దాని అర్థమేంటో తెలుసుకోవడానికి నెటిజన్లు తెగ ట్రై చేస్తున్నారు. ఉకియో అనేది జపనీస్ వర్డ్. జపనీస్ లో ఉకియో అంటే తేలియాడే ప్రపంచం (ఫ్లోటింగ్ వరల్డ్) అని అర్థమని తెలుస్తోంది. అయితే త్రిష తాను జపాన్‌లో ఉన్నానని ఇన్ డైరెక్ట్ గా ఫ్యాన్స్ కు చెప్పిందన్నమాట. సినిమా షూటింగ్ కోసం వెళ్లిందా లేక పర్సనల్ ట్రిప్పా అనేది తెలియాల్సి ఉంది. అయితే పిక్ లో త్రిష బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. అమ్మడు చాలా సన్నమైందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఎవర్ గ్రీన్ బ్యూటీ అంటూ కొనియాడుతున్నారు. యంగ్ హీరోయిన్లకు మించిన అందంతో ఫిదా చేస్తుందని చెబుతున్నారు. వయసు అనేది.. త్రిషకు ఆఫ్టరాల్ అని అంటున్నారు. చెన్నై చంద్రం నయా సెల్ఫీపై లైకుల వర్షం కురిపిస్తున్నారు. పిక్ పోస్ట్ చేసిన కొన్ని క్షణాల్లోనే భారీ లైక్స్ వచ్చేశాయి. మొత్తానికి త్రిష.. సౌత్ సినీ ఇండస్ట్రీలో ఓ రేంజ్ లో రానిస్తోంది. మరి వరుస సినిమాలతో సీనియర్ బ్యూటీ ఎలాంటి హిట్లు అందుకుంటుందో చూడాలి.

# సమంతని కూడా వాళ్ల జాబితాలో వేసేయొచ్చా?

సీనియర్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ లాంటి స్టారన్ హీరోలకు జోడీగా ఎలాంటి హీరోయిన్లు సెట్ అవుతున్నారో చూస్తున్నాం. బేసిక్ గా వాళ్లకు కాంబినేషన్ సెట్ అవ్వడం కష్టమైన పని. వాళ్ల వయసును మ్యాచ్ చేసే హీరోయిన్లు దొరకరు అనుకుంటోన్న సమయంలో కాజల్ అగర్వాల్, త్రిష, తమన్నా, ప్రగ్యాజైశ్వాల్, నయనతార లాంటి వాళ్లను రంగంలోకి దించడంతో ఆ కొరత తీరింది. సీనియర్ హీరోలందరికీ ఇప్పుడు వీళ్లే జోడీ. రీసెంట్ గా ఆషికా రంగనాథ్ ని కూడా ఆ జాబితాలో చేరిపోయింది. నా సామి రంగలో కింగ్ నాగార్జునకు జోడీగా నటించి సక్సస్ అవ్వడంతో ఆషికా కూడా సెట్ అయినట్లే. స్వీటీ అనుష్క ఇంకా ఆ ఛాన్స్ పూర్తి స్థాయిలో తీసుకోలేదు. చిరంజీవితో ఓ సినిమా చేసింది గానీ ఆ రోల్ కొంతవరకే పరిమితమైంది. పూర్తి స్థాయిలో ఏ సీనియర్ తోనూ రొమాంటిక్ గా నటించింది లేదు. అది కూడా జరిగితే స్వీటీని కూడా



ఆ జాబితాలో వేయొచ్చు. ఇంతవరకూ ఒకే . మరి సమంత కూడా సీనియర్లకు దగ్గరగా ఉందా? అంటే అవుననే అనిపిస్తుంది. నాగచైతన్యతో విడాకుల అనంతరం సమంత జర్నీ ఎలా సాగుతుందో తెలిసిందే. మొన్నటివరకూ యంగ్ హీరోలతో బాగానే సినిమాలు చేసింది. కానీ ఇప్పుడంత వేగంగా అవకాశాలు రావడం లేదు. బాలీవుడ్ ప్రయత్నాలు మొదలు పెట్టిన నేపథ్యం...అక్షయ్ కుమార్ లాంటి సీనియర్ స్టార్ తో స్టేజ్ పంచుకోవడం వంటివి చూస్తుంటే! సమంత విషయంలో దర్శక నిర్మాతలే సిద్దంగా లేరా? అన్న సందేహం తెరపైకి వస్తోంది. సీనియర్ హీరోలతో తాను నటించడానికి సిద్ధంగా ఉంది? అన్న సంకేతాన్ని ఆనాడే పాస్ చేసిందా? అన్న కొత్త చర్చ తెరపైకి వస్తోంది. నిజానాకి సమంత సీనియర్లకు అన్నిరకాలుగా ఇప్పుడు సరితూగుతుంది. అమ్మడి వయసు కూడా 37 ఏళ్లు. సీనియర్ హీరోలంతా 60 లో ఉన్నారు. ఇది పెద్ద వ్యత్యాసంగా చెప్పాల్సిన పనిలేదు. కాబట్టి సమంతని సీనియర్ హీరోలకు జోడీగా దర్శక-నిర్మాతలు చూజ్ చేసుకోవచ్చు.




## గ్రూప్-2, 3 పరీక్షల వాయిదాకు ప్రభుత్వం అంగీకరించింది: ఎంపీ మల్లు రవి

హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్-2, 3 పరీక్షల వాయిదాకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని ఎంపీ మల్లు రవి తెలిపారు. పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం త్వరలో తేదీలు ప్రకటిస్తుందని చెప్పారు. డిసెంబరులో గ్రూప్-2 నిర్వహణకు ప్రభుత్వం అంగీకరించిందని చర్చల్లో పాల్గొన్న అభ్యర్థులు వెల్లడించారు. గ్రూప్-2 పోస్టుల పెంపుపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. గ్రూప్ -2 పరీక్షల అంశంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో అభ్యర్థులతో చర్చించారు. అభ్యర్థులతో చర్చల అనంతరం ఆయన..టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డికి ఫోన్ చేశారు. డిసెంబరులో గ్రూప్-2 పరీక్షల నిర్వహణ అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఓవర్ ల్యాపింగ్ లేకుండా పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. తర్వలో ఉద్యోగ ఖాళీలపై జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారు. డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షల మధ్య వారం రోజుల మాత్రమే వ్యవధి ఉండటంతో వాయిదా వేయాలని అభ్యర్థులు కోరారు. ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గ్రూప్-2 అభ్యర్థులు తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.

రాష్ట్రంలో మొత్తం 783 గ్రూప్- 2 పోస్టుల భర్తీకి ఆగస్టు 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించాలని మార్చి నెలలో కమిషన్ నిర్ణయించిన విషయం తెలిసిందే. గ్రూప్ -2 ఉద్యోగాలకు 5.51లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

# తెలంగాణ ప్రభుత్వంపై షర్మిల ప్రశంసలు



అమరావతి: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. జూలై 18వ తేదీన సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 11 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగింది. అయితే ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధత చూపింది :** "దేశవ్యాప్తంగా 15 ఏళ్ల క్రితం ఒకే దఫాలో రుణమాఫీ చేసి అన్నదాత పట్ల ప్రేమ, వ్యవసాయం పట్ల నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధత చూపింది.

మళ్లీ నిన్న తెలంగాణ లోని రేవంత్ రెడ్డి సారథ్యంలో, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆలోచన, ఆదర్శాలకు అనుగుణంగా, ఇంకెప్పుడు అని వెక్కిరించే నోళ్లు మూస్తూ, కాంగ్రెస్ సర్కారు అందించిన రైతు రుణమాఫీ వరం చరిత్ర గర్వించే రోజు. రైతు కళ్లల్లో ఆనందం తిరిగి తీసుకువచ్చే క్షణం. ఈ హామీ రాహుల్ గాంధీ ఎన్నికల వేళ చేసిన వాగ్దానం సాకారమైన రోజు" అని తెలంగాణ సర్కారుకు మనస్ఫూర్తిగా షర్మిల అభినందనలు తెలిపారు.

**అప్పులో ఏపీ తొలిస్థానంలో..** "ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి సర్కారును డిమాండ్ చేస్తున్నాం. రైతుల తలసరి అప్పులో, దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో రైతు రుణమాఫీ ఎందుకు చేయరు. సుమారు రూ. 2,45,554 రుణం ప్రతి రాష్ట్ర రైతు నెత్తి మీద కత్తిలా వేలాడుతోంది. గడచినా దశాబ్దంలో అటు కరువు, తుఫానులు, ఇటు పూర్తికాని ప్రాజెక్టులు, సర్కారుల నిర్లక్ష్యం, వెరసి రాష్ట్ర వ్యవసాయం సర్వనాశనం అయిపోయింది" అని షర్మిలపేర్కొన్నారు.

**కూటమి సర్కార్ రైతులకు చేయూతనివ్వాలి..** "మరి డబుల్ ఇంజిన్ సర్కారు నడుపుతున్న మీరు, కేంద్ర సాయంతో ఎందుకు రుణమాఫీ చేయకూడదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే, రూ.2 లక్షల రుణమాఫీ, ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా చేసి ఉండేదని గర్వంగా చెప్పగలం. కూటమి సర్కారును అడుగుతున్నాం, రైతు రుణమాఫీ చేయండి, అన్ని విధాలుగా చితికిపోయిన ఆంధ్ర ప్రదేశ్ రైతులకు చేయూతనివ్వండి. ఇది ఛాయిస్ కాకూడదు, బాధ్యతగా అనుకోవాలి" అని షర్మిల తెలిపారు.

**కేంద్రంలో కాంగ్రెస్ వస్తే..** "మరి డబుల్ ఇంజిన్ సర్కారు నడుపుతున్న మీరు, కేంద్ర సాయంతో ఎందుకు రుణమాఫీ చేయకూడదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే, రూ.2 లక్షల రుణమాఫీ, ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా చేసి ఉండేదని గర్వంగా చెప్పగలం. కూటమి సర్కారును అడుగుతున్నాం, రైతు రుణమాఫీ చేయండి, అన్ని విధాలుగా చితికిపోయిన ఆంధ్ర ప్రదేశ్ రైతులకు చేయూతనివ్వండి. ఇది ఛాయిస్ కాకూడదు, బాధ్యతగా అనుకోవాలి" అని షర్మిల తెలిపారు.




అశ్వారావుపేట రూరల్: భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలో పెద్దవాగు ప్రాజెక్టుకు గురువారం రాత్రి భారీ గండి పడింది. దీంతో నీళ్లన్నీ దిగువకు వెళ్లడంతో ప్రాజెక్టు ఖాళీ అయింది. ప్రాజెక్టు కట్ట తెగి వందల సంఖ్యలో పశువులు కొట్టుకుపోయాయి. వరద ప్రవాహానికి వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. పలు గ్రామాల ప్రజలు కొండలు, ఎత్తయిన భవనాల్లో రాత్రంతా తలదాచుకున్నారు. ఏం జరుగుతుందో తెలియక పరుగులు తీశారు. గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో సహాయక చర్యలకు వీలు లేకుండా పోయింది.

**భద్రాచలం వద్ద పెరుగుతున్న వరద ఉద్ధృతి :** ఎగువ ప్రాంతాల నుంచి వరద చేరడంతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గురువారం 20 అడుగులు వద్ద ఉన్న వరద.. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి 24.5 అడుగులకు చేరింది. గోదావరికి ఎగువ ప్రాంతంలో ఉన్న పేరూరులో ఉదయం 9 గంటలకు 40.86 అడుగులు నమోదైంది. ఇంద్రావతి, పేరూరు వైపు నుంచి వరద భద్రాచలం గుండా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలంలో ప్రమాద స్థాయికి వరద చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 43 అడుగులు వరద వస్తే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. 48 అడుగులకు వస్తే రెండు, 53 అడుగులకు వస్తే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు. గోదావరి ప్రాంతంలో వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సెక్టోరియల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గజ ఈతగాళ్లు, పడవలు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

**తీవ్ర అల్పపీడనం.. తెలంగాణలో పలు జిల్లాలకు భారీ వర్షసూచన :** దక్షిణ, ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 12 గంటల్లో ఇది వాయుగుండంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. హైదరాబాద్‌లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.



## సీఎం రేవంత్ అమెరికా పర్యటన ఖరారు

**హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ఖరారైంది. ఆగస్టు 3న రాత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలవనున్నారు. వారితో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురానున్నారు. డల్లాస్ తదితర రాష్ట్రాల్లో ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 11న రేవంత్‌రెడ్డి అమెరికా నుంచి తిరిగి రానున్నారు.**

## హీరో రాజ్ తరుణ్, మాల్వి మల్హోత్రా మెసేజ్ చాట్స్ లీక్.. లవ్ ప్రపోజ్ చేసిన..

హైదరాబాద్: హీరో రాజ్ తరుణ్- లావణ్యల లవ్ వ్యవహారం రోజుకొక మలుపు తిరుగుతోంది. తాజాగా రాజ్ తరుణ్, హీరోయిన్ మాల్వీ మల్హోత్రాల మెసేజ్ చాట్ లీక్ అయ్యింది. 2023లో మాల్వీ మల్హోత్రాకు రాజ్ తరుణ్ లవ్ ప్రపోజ్ చేశాడు. రాజ్ తరుణ్ నుంచి వచ్చిన ప్రపోజల్ వచ్చిన వెంటనే యాక్సెప్ట్ అంటూ మాల్వీ మల్హోత్రా రిప్లై ఇచ్చింది. మాల్వి అనేక సార్లు రాజ్ తరుణ్‌కు హోటల్స్ బుక్ చేసింది. ప్రతిసారి కోయంబత్తూర్ మాధవ హోటల్‌లో రాజ్ తరుణ్, మాల్వి కలిసేవారు. వీడియో కాల్స్ ద్వారా రెగ్యులర్‌గా టచ్‌లో ఉండేవారు. రోజువారీ ప్లానింగ్స్, ట్రిప్స్, ఔట్స్ ప్రతిదీ షేర్ చేసుకునేవారని చాట్‌ని స్పష్టమవుతోంది. మాల్వీ పర్సనల్ విషయాలపై రాజ్ తరుణ్ కామెంట్స్ చాట్ ద్వారా తెలుస్తోంది. కాగా రాజ్ తరుణ్ వ్యవహారంలో లావణ్య ఆరోపణలు నిజమవుతున్నాయి. రాజ్ తరుణ్‌తో మాల్వీ మల్హోత్రా ఇల్లీగల్ రిలేషన్ అంటూ నర్సింగి పోలీసులకు లావణ్య ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదంతా చూస్తుంటే అది నిజమేనేమో అనిపిస్తోంది. ఇప్పటికే ఈ విషయంలో పోలీసులకు ట్విస్టుల మీద ట్విస్టులు ఎదురయ్యాయి. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. పర్యవసానంగా ముగ్గురిపై కేసులు కూడా నమోదయ్యాయి. మొదట హీరో రాజ్ తరుణ్, హీరోయిన్ మాల్వీ మల్హోత్రాతో సహా పలువురిపై లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత రాజ్ తరుణ్ తిరిగి లావణ్యపై ఫిర్యాదు చేశాడు. ఆ తరువాత మాల్వీ మల్హోత్రా సైతం రంగంలోకి దిగింది. తన పరువును బజారుకు ఈడ్చుతోందంటూ.. తన తమ్ముడిని బెదిరిస్తోందంటూ లావణ్యపై మాల్వీ కేసు పెట్టింది. మొత్తానికి ముగ్గురిపై కేసు నమోదయ్యాయి. ఈ కేసులో రాజ్ తరుణ్‌ను పోలీసులు ఏ1గా చేర్చడం జరిగింది. ఇక ఈ కేసు ఇలా నడుస్తుండగానే.. తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ లావణ్య హైడ్రామా క్రియేట్ చేసింది. మొత్తానికి ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతూ సంచలనం సృష్టిస్తోంది. తాజాగా రాజ్ తరుణ్, మాల్వీల ఛాటింగ్ బయటకు వచ్చింది కాబట్టి ఏమైనా పురోగతి ఉంటుందేమో చూడాలి.




హైదరాబాద్: తీవ్ర అల్పపీడనం వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతంలో వాయుగుండంగా కేంద్రీకృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 24 గంటల్లో ఒడిశాలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొంది.

వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, తెలంగాణపై దీని ప్రభావం ఇవాళ, రేపు ఎక్కువగా ఉంటుందని ప్రకటించింది. విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య, తూర్పు జిల్లాలైన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

శనివారం ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురవొచ్చు. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదారాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.

# మాట నిలబెట్టుకునే కల్చర్ మాది: మాజీ పీసీసీ వి.హనుమంతరావు



సిద్దిపేట: బీఆర్ఎస్, బీజేపీ నేతలు రుణమాఫీపై అసత్య ప్రచారాలు చేసున్నారంటూ మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చినప్పుడే ఆ పార్టీ పని ఖతమైందని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు కోసం ప్రాజెక్టులు కట్టి, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఆ ప్రాజెక్టులు అన్నీ ఇప్పుడు నేలలోకి కూరుకుపోతున్నాయని, వాటి పరిస్థితి ఎలా ఉందో తెలంగాణ ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన సిద్ధిపేటలో మీడియా సమావేశం నిర్వహించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రగతి భవన్, సెక్రటేరియట్‌కు ఎవ్వరినీ రానిచ్చేవారు కాదని, కాంగ్రెస్ హయాంలో దీన్ని మార్చి ప్రజాపాలన తీసుకొచ్చామని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ.." ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కల్చర్ మాది. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపిస్తున్నాం. తొందరలోనే 6గ్యారంటీలను అమలు చేస్తాం. ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోకపోవడం వల్లే కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు. కాంగ్రెస్ కార్యకర్తలు మాఫీ కాని అర్హులైన రైతులను గుర్తించి మాఫీ అయ్యేలా చూడాలి. ఆగస్టు 15లోగా అందరికీ రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తాం. ఆనాడు యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా ఉన్నప్పుడు రూ.70వేల కోట్లు మాఫీ చేసాం. కేసీఆర్ దళిత సీఎం అని చెప్పి ఎస్సీలను మోసం చేస్తే, మేము బట్టి విక్రమార్కను డిప్యూటీ ముఖ్యమంత్రిగా చేసి వారి ఆత్మ గౌరవాన్ని పెంచాం. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. మేము 7నెలల్లోనే ఉద్యోగాల భర్తీ మొదలుపెట్టాం. తెలంగాణ రైతులు ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మవద్దు. కేంద్రంలో మోడీ కూడా రెండు కోట్ల ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేశారు. 25కోట్ల మందికి సహాయం చేశానని చెప్పుకుంటున్న మోడీ, ఎవరికి చేశారో బయటపెట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ ఉక్కు, స్పెషల్ స్టేటస్ కోసం మేము కూడా పోరాడుతాం" అని అన్నారు.

# గతంలో కొడంగల్లో ఓడిపోతే రాజీనామా చేయలేదే... రేవంత్‌కు సూటి ప్రశ్న



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు రైతాంగాన్ని మాయా చేస్తున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్, మంత్రులు, కాంగ్రెస్ నేతలు గత కేసీఆర్ ప్రభుత్వం మీద రాళ్లు వేస్తున్నారని మండిపడ్డారు. ఒకే దఫా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పారని అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈరోజు( శుక్రవారం) తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 20శాతం మాత్రమే రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. గోరంతచేసి కొండంతలు చెప్పుకుంటున్నారని విమర్శలు చేశారు. తాము రూ. 1లక్ష రుణమాఫీ చేస్తే రూ. 16వేల కొట్లు ఖర్చు అయిందని గుర్తుచేశారు. మరి మీకు రుణమాఫీకి రూ.6వేల కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని నిలదీశారు. రేవంత్ ప్రభుత్వం నిబంధన పేరుతో రైతుల సంఖ్యను తగ్గించడం వల్లే రూ. 6వేల కోట్లు సరిపోయిందని చెప్పారు. రైతులు పాలాభిషేకాలకు ముందుకు రాకపోతే జిల్లా కలెక్టర్లే పాలు పోశారని అన్నారు. రుణమాఫీ అవ్వని రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశారని మండిపడ్డారు. రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. టాక్స్ పేయర్స్ డబ్బులతో రుణమాఫీ చేశామని రైతులను అవమానిచొద్దని అన్నారు. కాంగ్రెస్ రాగానే మళ్లీ రైతు ఆత్మహత్యలు పెరిగాయని తీవ్ర విమర్శలు చేశారు. ఆరు గ్యారంటీలు, 13 హామీలు అమలు చేస్తే మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేస్తా అన్నారని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ వరకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తే హరీష్ రాజీనామా చేస్తారని సవాల్ విసిరారు. గతంలో కొడంగల్లో ఓడిపోతే రాజీనామా చేస్తా అన్నారు? చేశారా? అని ప్రశ్నించారు. రాజీనామాలకు పారిపోయేది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

# రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విసుర్లు



హైదరాబాద్: రేవంత్ ప్రభుత్వం ప్రకటనల పేరుతో ప్రజాధనాన్ని ఎందుకు వృథా చేస్తోందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ప్రశ్నించారు. ఒకే సారి 2లక్షలు రుణ మాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటుందా అని నిలదీశారు. దేవుడి మీద ఒట్టేసి కూడా మాట తప్పుతున్నారని మండిపడ్డారు. ఈరోజు( శుక్రవారం) తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ చేసి ఎందుకు ఆర్భాటాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.

**ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి...** ఎవరి జాగీరని గతంలో తమను ప్రశ్నించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి జాగీరని ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా రేవంతరెడ్డిని నిద్రపోనివ్వమని అన్నారు. బౌరంపేటలో 600మంది రైతులున్న ఓ సొసైటీలో కేవలం 11మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని.. దీనికే సంబరాలు చేసుకోవాలా? అని నిలదీశారు. లక్షలోపు ఇంత మందికి ఎగ్గొడితే మరి రెండు లక్షల్లో ఎంతమందికి ఎగ్గొడతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి ఉండి ఇంకా కేసీఆర్‌పై ఏడుస్తున్నారని.. అలా చేయొద్దని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ హితవు పలికారు.

**రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదు: కోవా లక్ష్మి -** రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రశ్నించారు. రైతులను అడిగి రైతు భరోసా ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శలు చేశారు. ఈరోజు( శుక్రవారం) తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే కోవా లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ... ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలని కాంగ్రెస్ నేతలతో మాట్లడిస్తున్నారని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ ఒకేసారి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని కోవాలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రుణమాఫీపై హైకోర్టు న్యాయవాదుల సంబురాలు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ పథకానికి నిన్న (గురువారం) శ్రీకారం చుట్టింది. రూ.2 లక్షల లోపు బ్యాంకు రుణాలున్న రైతులకు ఏక మొత్తంలో మాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మాటను నిలబెట్టుకున్నారు. అనుకున్న దానికంటే ముందే మొదటి విడత రుణమాఫీ నగదును ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఎన్నికల హామీలో భాగంగా రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలకు బషీర్‌బాగ్ చౌరస్తాలో హైకోర్టు న్యాయవాదులు క్షీరాభిషేకాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ నగదు జమ చేయడంతో సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జేఏసీ కోఆర్డినేటర్ వెంకటేష్ ఇంద్రపల్లి ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి ఫొటోకి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేస్తున్నందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి, హైకోర్టు అడ్వకేట్లు, సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు కలిసి రేవంత్ ఫొటోకి పాలాభిషేకం చేశారు. ఇది ప్రజల ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అంటూ రేవంత్ రెడ్డికి న్యాయవాదులు జేజేలు కొడుతూ కొనియాడారు. అయితే.. రూ.2 లక్షల లోపు బ్యాంకు రుణాలున్న రైతులకు ఏక మొత్తంలో మాఫీ చేస్తామన్న ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకుంది. అనుకున్న దానికంటే ముందే మొదటి విడుత రుణమాఫీ నగదును గురువారం రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ మధ్య కాలంలో తీసుకున్న రుణాల మాఫీకి రేవంత్ సర్కారు కట్టుబడింది. ఆగస్టు 15వ తేదీలోపు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్న ఇప్పటికే ప్రకటించగా, ఆ దిశగా మొదటి అడుగు వేసింది. సర్కారు చొరవతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది.

Printed, Published and owned by VISHWANATH V, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : VISHWANATH V, Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com